Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 191 శనివారం 01-06-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# ఎమ్మెల్సీ అభ్యర్థులకు పట్టుకున్న కొత్త టెన్షన్..!

హైదరాబాద్:ఇటీవల ముగిసిన వరంగల్ - ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు కొత్త టెన్షన్ పట్టుకుందా..? ఊహించని విధంగా పోలింగ్ శాతం తగ్గడం అభ్యర్థులను కలవరపెడుతోందా..? అంటే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆదే బెంగ పట్టుకుందట. మొదటి ప్రాధాన్యంలో కోటా ఓటు ఎవరికీ రాదనే అంచనా వేసుకుంటున్నారట. ద్వితీయ ప్రాధాన్య ఓటుతోనే ఫలితం తేలుతుందని భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో గెలుపోటములో రెండో ప్రాధాన్యత ఓటే కీలకం కానుందా ? గత ఎన్నికల ఫలితాలను అభ్యర్థులు విశ్లేషించుకుంటున్నారట. ఇంతకీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు పట్టుకున్న టెన్షన్ ఏంటి..?వరంగల్ %-% ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా 72.37 శాతం పోలింగ్ నమోదైంది. పట్టభద్రులు ఇచ్చిన తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. జూన్ 5వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితం ఆసక్తి రేపుతోంది. జిల్లాల వారీగా నమోదైన పోలింగ్ శాతం ప్రకారం అభ్యర్థులు లెక్కలను బేరీజు వేసుకుంటూ ఎక్కడ అనుకూలంగా ఉందనేది అనుచరులు, కార్యకర్తల ద్వారా తెలుసుకుని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీచేసినా, ప్రధాన పార్టీల నుంచి బరిలో ఉన్న తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్), ఏనుగు రాకేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి (బీజేపీ) నడుమే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికను ప్రధాన



పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని సాధారణ ఎన్నికలను తలపించింది. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలన్నీ అగ్ర నేతలందరినీ ప్రచారంలోకి దించి హోరాహోరీగా తలపడ్డాయి. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి ఎన్నికల్లో పోలింగ్ పర్సంటేజ్ తగ్గింది. 2021 ఎన్నికల్లో 76.73శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ సారి 72.37 శాతం పోలింగ్ నమోదైంది. తగ్గిన పోలింగ్ శాతం లాభమా.. నష్టమా.. అనే దానిపై అభ్యర్థులు ఎవరికి వారే అంచనాలు వేసుకుంటున్నారు.సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఎమ్మెల్సీ కోట్ల లెక్కింపు ఉంటుంది. పోలైన ఓట్లలో 50 శాతం దాటి ఒక్క ఓటు అదనంగా వస్తేనే విజేతగా ప్రకటిస్తారు. అయితే ఈసారి మొదటి ప్రాధాన్యంలో గెలుపు కోటా ఓటు ఎవరికీ రాదనే అంచనా అభ్యర్థులు వేస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తేలదని రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు. గత మూడు సార్లు జరిగిన పట్టభద్రుల ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే.. రెండో ప్రాధాన్యత ఓటుతోనే ఫలితం తేలింది. దీంతో ఈసారి మొదటి ప్రాధాన్యత ఓటుతో గట్టెక్కే పరిస్థితి లేదని అభ్యర్థులు భావిస్తున్నారు. దీంతో ద్వితీయ ప్రాధాన్య ఓటు కీలకం కానుందని అంతా అంచనా వేస్తున్నారు. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పట్టభద్ర ఓటర్లుకు సుపరిచితులే కావడంతో మొదటి ప్రాధాన్య ఓట్లు అధికంగా ఎవరికి పడ్డాయి? రెండో ప్రాధాన్య ఓట్లు ఎవరికి వస్తాయనే దానిపై చర్చ సాగుతోంది. రెండో ప్రాధాన్యత ఓటుపై అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది.మొదటి ప్రాధాన్యత ఓటుతో కోటా ఓటు రాకపోతే.. ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా చివరి అభ్యర్థి రెండో ప్రాధాన్యత ఓట్లను బదలాయిస్తారు. పోలైన ఓట్లతో సగానికంటే ఒక ఓటు అదనంగా వచ్చే వరకు ప్రాధాన్యత ఓట్లను బద్దలాయిస్తుంటారు. ఇప్పుడు రెండో ప్రాధాన్యత ఓటు అభ్యర్థుల్లో టేన్షన్ పుట్టిస్తోంది. పట్టభద్రులు రెండో ప్రాధాన్యత ఓటును ఎవరికి వేశారోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఉప ఎన్నిక సమరం మాత్రం ప్రధాన పార్టీల మధ్యనే జరిగిందనేది చర్చ జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లతో వార్ వన్ సైడ్ ఉండదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనిందనే చర్చ జరుగుతోంది. ద్వితీయ ప్రాధాన్య ఓట్లే ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసేలా ఉన్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న, రాకేష్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డిల మధ్య ట్రయాంగిల్ ఫైట్ ఉంటుందని భావిస్తున్నారు.మూడు ఉమ్మడి జిల్లాల్లో ఒకే రీతిలో ఓటింగ్ జరగలేదని తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిల మధ్య మొదటి ప్రాధాన్యత ఓట్లు తేడా స్వల్పంగా ఉంటే రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి రెండో ప్రాధాన్యత ఓటు పైనే పడింది. ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులకు కూడా మొదటి ప్రాధాన్యత ఓట్ల పొందే అవకాశం ఉంది. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న నల్లగొండ, ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్ జిల్లాలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి తీర్మానం మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు భారీగానే వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో పాటు.. బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ గౌడ్ లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే పట్టభద్రులందరూ ద్వితీయ ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికి వేసే అవకాశం ఉందని రాజకీయం పరిశీలన భావిస్తున్నారు. దీంతో రెండో ప్రాధాన్యత కీలకంగా మారింది. పట్టబదుల రెండో ప్రాధాన్యత ఓటు ఎవరికి వేశారు అనేది ఇప్పుడు అభ్యర్థులను టెన్షన్ కు గురిచేస్తుంది. ఒకవేళ మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఫలితం తేలిపోతే మాత్రం అభ్యర్థులు పెట్టుకున్న అంచనాలు తలకిందులయ్యే అవకాశం ఉంది. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోరు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరిగా ఉండే అవకాశం ఉందని పొలిటికల్ సర్కిల్లో చర్చ జరుగుతుంది.మూడు ఉమ్మడి జిల్లాల్లో 32 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడంతో తన గెలుపు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఉంటుందని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ధీమాతో ఉన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో తన గెలుపు ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రులు తమకే పట్టం కడతారని, గెలుపు తమదేనని బీజేపీ నేతలు ధీమాతో ఉన్నారు.ఏది ఏమైనా రెండో ప్రాధాన్యత ఓటు మాత్రం అభ్యర్థులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అయితే పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టారో తెలుసుకోవాలంటే జూన్ 5 వరకు ఆగల్సిందే.

# దశాబ్ది పండగకు సర్వం సిద్ధం

**- పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పర్యవేక్షించిన సీఎస్, డీజీపీ**

**- రెండు సెషన్ లుగా వేడుకలు - ఉత్సవాల షెడ్యూల్ విడుదల - ట్యాంక్ బండ్ పైన కళాకారుల కార్నివాల్**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకలకు వేదికైన పరేడ్ గ్రౌండ్ లో ముమ్మరంగా ఏర్పాట్ల పనులు జరుగుతున్నాయి. సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులు శుక్రవారం వాటిని పరిశీలించారు. జూన్ 2 ప్రభుత్వ కార్యక్రమానికి విశిష్ట అతిథి సోనియాగాంధీ రానున్నారు. సుమారు 20 నుంచి 25 వేల మంది కోసం పరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లు చేస్తున్నారు. 1860 మంది వీవీఐపీలు, 11 వేల మంది సామాన్య ప్రజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకలను ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు చేశారు.జూన్ 2న ఉదయం 9.30కు గన్ పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు.ఆరోజు ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియాగాంధీ ప్రసంగం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది.మరోవైపు, జూన్ 2 సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక

మిగతా 2లో

# నిప్పుల కుంపటిపై ఉత్తరాది రాష్ట్రాలు...

**- నాగపూర్‌లో 56 డిగ్రీల ఉష్ణోగ్రత**

**-అనేక రాష్ట్రాల్లో ప్రచండ వేడిమి**

**-పలు రాష్ట్రాల్లో 50 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు**

**-ఎండలు, వడగాడ్పులతో ప్రజల ఇక్కట్లు**



ఢిల్లీ: నైరుతి రుతుపవనాల రాకతో వాతావరణం చల్లబడుతుందన్న నిపుణులుఉత్తరాది రాష్ట్రాల్లో భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. గత కొన్నిరోజులుగా ఉత్తర భారతదేశం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. పలు రాష్ట్రాల్లో ఇవాళ పగటి ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటాయి. మహారాష్ట్రలోని నాగపూర్ లో అత్యధికంగా 56 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అత్యధిక ఉష్ణోగ్రతలకు తోడు తీవ్రస్థాయిలో వీస్తున్న వడగాడ్పులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే హడలిపోయే పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా గడచిన 24 గంటల్లో వడదెబ్బతో 54 మంది మృత్యువాతపడ్డారు. ఒక్క బీహార్ లోనే 14 మంది మరణించారు. వారిలో 10 మంది ఎన్నికల సిబ్బంది ఉన్నారు. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్... రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝూరండ్ లోని కొన్ని భాగాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ పేర్కొంది. ఛత్తీస్ గఢ్, విదర్భ, హిమాచల్ ప్రదేశ్ లోనూ సూర్య ప్రతాపం కొనసాగుతోంది. నైరుతి రుతుపవనాలు విస్తరిస్తే ఈ పరిస్థితిలో మార్పు వస్తుందని, వాతావరణం చల్లబడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారుదేశంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాదిన హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగుతుండగా ఇంత వరకు కనీసం 54 మంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ, పంజాబ్, ఒడిశా వంటి తీవ్ర బాధిత ప్రదేశాల్లో గత కొన్ని రోజుల్లో 45 డిగ్రీలకు పైగానే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు

మిగతా 2లో

# వేలాది బిడ్డల్ని చంపిన బలిదేవత ఎవరు?: కేటీఆర్

**- 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**- ప్రత్యేక రాష్ట్రం పదేళ్లు తాత్సారం చేసి వందలాది మంది ఆత్మబలిదానానికి కారణం ఎవరంటూ నిలదీత**

**- 1952లో సిటీ కాలేజీ వద్ద ఆరుగురు విద్యార్థులను బలి తీసుకుందెవరు? అని ప్రశ్నించిన కేటీఆర్**

**- 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మందిని కాల్చి చంపింది ఎవరు? అంటూ ఫైర్**



హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా మరోసారి కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ప్రత్యేక రాష్ట్రం పదేళ్లు తాత్సారం చేసి వందలాది మంది ఆత్మబలిదానానికి కారణం ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం.1952లో ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం. 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మందిని కాల్చి చంపింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు?" అని ప్రశ్నిస్తూ అమరవీరుల స్తూపం ఫొటోను పోస్ట్ చేశారు. కేటీఆర్ చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు నెట్టింట్ వైరల్ అవుతోంది.

# ఎల్లుండి లొంగిపోతున్నా... ఈసారి జైల్లో మరింత వేధింపులకు గురిచేయవచ్చు: అరవింద్ కేజ్రీవాల్

**- నియంతృత్వం నుంచి దేశాన్ని కాపాడేందుకు జైలుకు వెళుతున్నానన్న కేజ్రీవాల్**

**- జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుపడ్డారని ఆరోపణ - జైలుకు వెళ్లిన తర్వాత ఎక్కువగా ప్రజల గురించే ఆలోచిస్తానన్న కేజ్రీవాల్**



ఢిల్లీ: జైల్లో తనను ఎన్ని వేధింపులకు గురి చేసినా తలవంచేది లేదని... ఈసారి జైలుకు వెళ్లిన తర్వాత మరింత వేధింపులకు గురిచేసేలా ప్రయత్నాలు జరగవచ్చునని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. ఆయన రెండో తేదీన కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... తాను ఎల్లుండి లొంగిపోనున్నట్లు చెప్పారు. జూన్ 2న తాను లొంగిపోయిన తర్వాత ఈసారి మరెంతకాలం జైల్లో ఉంటానో తెలియదన్నారు.నియంతృత్వం నుంచి ఈ దేశాన్ని కాపాడేందుకు తాను జైలుకు వెళుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుపడ్డారని... దీంతో అరెస్టైనప్పుడు 70 కిలోలు ఉన్న తాను... ఆరు కిలోలు తగ్గినట్లు చెప్పారు. కొన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు తనకు సూచించారని... అంతర్గతంగా ఉన్న తన ఆరోగ్య పరిస్థితికి ఇది సంకేతం కావొచ్చునని వ్యాఖ్యానించారు.ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటి నుంచి బయలుదేరి పోలీసుల ఎదుట లొంగిపోతానని కేజ్రీవాల్ తెలిపారు. ఈసారి తనను ఇంకా వేధింపులకు గురి చేయవచ్చునన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఎక్కువగా ప్రజల గురించే ఆలోచిస్తానని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలకు అందుతున్న సేవల్లో ఎలాంటి మార్పు ఉండదని హామీ ఇచ్చారు. మీకోసం ఓ కొడుకులా పని చేశానన్నారు. ప్రజలను తాను అభ్యర్థించేది ఒక్కటేనని... అనారోగ్యంతో ఉన్న తన తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

# తుది విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం..

**- 57 లోక్ సభ స్థానాలలో 904 మంది పోటీ**



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఘట్టం క్లైమాక్స్‌కు చేరింది. ఏడు విడతల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా తుది దశ ఓటింగ్ రేపు జరగనుంది.. ఏడు రాష్ట్రాలలోని 57 లోక్‌సభ సీట్లకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 904 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఏడో దశలో యూపీలో13 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగున్నాయి. బీహార్‌లోని 8, పశ్చిమ బెంగాల్‌లో 9, జారండ్ 3, పంజాబ్ 13, హిమాచల్ ప్రదేశ్ 4, ఒడిశా 6 లోక్ సభ స్థానాలతో పాటు 42 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అటు కేంద్ర పాలిత ప్రాంతం చండీఘర్‌కు ఈ విడతతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తవుతోంది. పంజాబ్ నుంచి అత్యధికంగా 328 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా..ఆ తర్వాత యూపీలో 144 మంది , బిహార్‌లో 134 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక ప్రధాని మోదీ బరిలో నిలిచిన వారణాసి నియోజకవర్గానికి.. ఏడో దశలోనే ఓటింగ్ జరగనుంది. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఈవిఎంలతో సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్నారు.. చివరి విడత ఎన్నికల బరిలో వారణాసిలో ప్రధాని మోదీపై.. కాంగ్రెస్ కీలక నేత అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. దీంతో కాశీలో పోలింగ్ పై ఆసక్తి నెలకొంది. అలాగే బీజేపీకి చెందిన సినీ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుండి విక్రమాదిత్య సింగ్ మండి నుండి బరిలో ఉన్నారు. గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ అభ్యర్థి రవికిషన్, సమాజ్‌వాదీ అభ్యర్థి కాజల్ నిషాద్ మధ్య పోటీ నెలకొంది. హమీర్‌పూర్ నుంచి బీజేపీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున సత్యపాల్ సింగ్ బరిలో ఉన్నారు. మొత్తంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఈ శనివారంతో ఎన్నికల క్రతువు పూర్తవుతోంది. ఏప్రిల్ 19వ తేదీన ప్రారంభమైన మొదట

మిగతా 2లో

# మతాంతర వివాహం ముస్లిం పర్సనల్ లా కింద చెల్లదు



ఢిల్లీ: ముస్లిం వ్యక్తి, హిందు మహిళ మధ్య వివాహాన్ని ప్రత్యేక వివాహ చట్టం (ఎస్ఎంఏ) కింద రిజిస్టర్ చేసినప్పటికీ ముస్లిం పర్సనల్ లా కింద చెల్లుబాటు కాదని మధ్య ప్రదేశ్ హైకోర్టు తీర్పు వెలువరించింది. అదే సమయంలో మతాంతర జంటకు పోలీస్ రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. పోలీస్ రక్షణ కోరుతూ ఆ జంట దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జీఎస్ అహ్లువాలియా విచారిస్తూ, 'విగ్రహారాధకురాలి'తో ముస్లిం వ్యక్తి వివాహాన్ని ముస్లిం చట్టం అనుమతించదని స్పష్టం చేశారు. వధూవరుల మతవిశ్వాసం లేదా మతం ఏదైనప్పటికీ వివాహాలను అనుమతించే ప్రత్యేక వివాహ చట్టం కింద పెళ్లి చేసుకోవాలని తాము అభిలషించినట్లు, కాని తమ కుటుంబం నుంచి బెదిరింపుల కారణంగా అలా చేయలేకపోయినట్లు సఫీ ఖాన్, సారికా సేన్ కోర్టుకు తెలిపారు.పెళ్లిళ్ల రిజిస్ట్రార్ ముందు సురక్షితంగా హాజరయ్యేందుకు భద్రత కల్పించాలని, తమ కుటుంబాలు దాఖలు చేసే ఎటువంటి నేరపూరిత అభియోగాల (కిడ్నాపింగ్ వంటి) నుంచి రక్షణ కావాలని వారు అభ్యర్థించారు. తాము మతం మారబోవడం లేదని, ప్రత్యేక వివాహ చట్టం కింద తమ వివాహం పర్సనల్ లా కింద ఆంక్షలకు అతీతమని కూడా ఆ జంట స్పష్టం చేసింది. సారిక హిందువుగా, సఫీ ముస్లింగా కొనసాగుతారని, పరస్పర మత పద్ధతులలో జోక్యం చేసుకోరని వారు తెలిపారు.

# దశాబ్ది పండగకు సర్వం సిద్ధం

ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు ముఖ్యమంత్రి ట్యాంక్ బండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు.దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు.అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు.

దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ (13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి సన్మానం చేస్తారు.

రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగరం మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

# నిప్పుల కుంపటిపై ఉత్తరాది రాష్ట్రాలు...

అయ్యాయి. గడచిన 24 గంటల్లో ఒడిశా సుందర్‌గఢ్ జిల్లాలో వడదెబ్బ అనుమానంతో 12 మంది మరణించారు. పిటిఐ వార్తాసంస్థ సమాచారం ప్రకారం, ఝూరండ్ పాలము జిల్లాలో వడదెబ్బ లక్షణాలతో ఒక మహిళతో సహా నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఆ జిల్లాలో గురువారం రాష్ట్రంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రత 47.4 డిగ్రీలు నమోదు జరిగింది. బీహార్‌లో వడదెబ్బ వల్ల గురువారం ఎనిమిది మంది మరణించారు.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రికార్డు స్థాయిలో 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇది పూర్వపు రికార్డులను అధిగమించింది. నాగ్‌పూర్‌లోని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఎడబ్లుఎస్) ఇది వరకు ఎన్నడూ లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలను నమోదు చేస్తున్నాయి. సరిగ్గా ఒక రోజు వాయవ్య ఢిల్లీలోని ముంగేశ్వర్ ఎడబ్లుఎస్ నమోదు గణాంకాలను ఇది దాటింది. ముంగేశ్వర్ 52.9 డిగ్రీల ఉష్ణోగ్రతను నమోదు చేసిన విషయం విదితమే. సోనెగాంవ్‌లో ప్రాంతీయ వాతావరణ కేంద్రంలోని ఎడబ్ల్యుఎస్ 54 డిగ్రీల ఉష్ణోగ్రతను నమోదు చేసింది. ఇది ఇలా ఉండగా, దేశ రాజధానిలో నీటి సమస్య విషయమై ఢిల్లీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుత హీట్‌వేవ్ పరిస్థితుల కారణంగా నగరంలో నీటి డిమాండ్ బాగా పెరిగిందని, ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ఒక నెల పాటు అదనపు నీటిని విడుదల చేయవలసిందిగా పొరుగున ఉన్న హర్యానాను తాము అర్థిస్తున్నామని ఢిల్లీ ప్రభుత్వం ఒక అర్జీలో సుప్రీం కోర్టుకు తెలియజేసింది. దుర్భరమైన ఈ ఎండ వేడిమి ఉత్తరాదిన విద్యుత్ కోతలకూ దారి తీసింది. దీనితో ప్రజల ఇక్కట్లు రెట్టింపు అయ్యాయి.

ఇది ఇలా ఉండగా, హీట్‌వేవ్ పరిస్థితులు శనివారం నుంచి తగ్గే అవకాశం ఉందని ఐఎండి సూచించింది. 'గడచిన 24 గంటల్లో బీహార్, ఝూరండ్, ఒడిశాలో అనేక మంది మరణించారు. శనివారం నుంచి ఈ మొత్తం ప్రాంతం నుంచి హీట్‌వేవ్ పరిస్థితులు క్రమేపీ తగ్గవచ్చునని మేము ఆశిస్తున్నాం. దీని ఆధారంగా, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఒడిశా, బీహార్, ఝూరండ్ వంటి రాష్ట్రాల్లో హీట్‌వేవ్‌కు సంబంధించి మేము శుక్రవారం ఆరంజ్ అలర్ట్ జారీ చేశాం' అని ఐఎండి సైంటిస్ట్ సోమా సేన్ తెలియజేశారు. కాగా, ఊహించిన తేదీ కన్నా రెండు రోజుల ముందుగానే గురువారం కేరళలోను, ఈశాన్య రాష్ట్రాల్లోను నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా, అవి ఒక నెల తరువాతే ఉత్తర, మధ్య, తూర్పు భారత ప్రాంతాలకు చేరతాయి.

# తుది విడత పోలింగ్ కు సర్వం సిద్ధం..




దశ పోలింగ్.. జూన్ 1 జరిగే ఏడో విడత పోలింగ్‌తో మొత్తం 542 స్థానాలకు ఎన్నికలు పూర్తవుతాయి. తుదివిడతలో ఎంత పోలింగ్ శాతం నమోదవుతుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్ర 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది.ఆరు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఎవరిది పైచేయి అన్న విషయంపై ఇప్పటికి క్లారిటీ రావడం లేదు. పార్టీలు హోరాహోరీగా భావిస్తున్న ఈ ఎన్నికలను..ప్రజలు మాత్రం సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదు. గత ఆరు విడతల్లో నమోదైన పోలింగ్గే అందుకు నిదర్శనం. తొలి దశలో 66.14 శాతం ఓటింగ్ నమోదైంది. ఆ తర్వాత రెండో విడతలో 66.71 శాతం, మూడో దశలో 65.68 శాతం, నాలుగో దశలో 69.16 శాతం, ఐదో దశలో 62.2 శాతం, ఆరో విడత పోలింగ్‌లో 61.98 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు ఇప్పటికే ఆరు దశల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన ఈసీ.. ఇప్పుడు చివరి దశ ఎన్నికలను కూడా అదే విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. మొత్తంగా రెండు నెలలకు పైగా కొనసాగిన సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియ..జూన్ 4న ఎన్నికల ఫలితాలతో పూర్తి కానుంది.ఇక శనివారం పోలింగ్ పూర్తి కాగానే వెలువడే ఎగ్జిట్ పోల్స్‌పై కూడా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీజేపీకి 400 సీట్లు ఖాయమని , ప్రధాని పగ్గాలను మోదీ మూడోసారి చేపట్టడం ఖాయమని బీజేపీ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. అయితే బీజేపీకి ఉత్తరాదిలో సీట్లు చాలా తగ్గుతాయని విపక్షాలు చెబుతున్నాయి. బీజేపీ తరపున సుడిగాలి ప్రచారం చేశారు మోదీ. ఒక్కో దశలో ఒక్కో అంశాన్ని హైలైట్ చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ ప్రచారాన్ని రాహుల్‌గాంధీతో పాటు ప్రియాంకాగాంధీ తమ భుజాలపై వేసుకున్నారు.లోక్‌సభ ఎన్నికల ఘట్టం క్లైమాక్స్‌కు చేరింది. మొత్తానికి ఓ పనైపోయింది. రెండున్నర నెలలపాటు విరామం లేకుండా మోగిన మైకులు..మూగబోయాయి. ప్రత్యర్థులపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో విరుచుకుపడ్డ నేతలు. ఎట్టకేలకు విశ్రమించారు. తుదిదశ పోలింగ్‌కు ప్రచార గడువు ముగియడంతో అగ్రనేతలు..ఆధ్యాత్మిక బాట పట్టారు.%లోక్‌సభ ఎన్నికల ఘట్టం క్లైమాక్స్‌కు చేరింది. మొత్తానికి ఓ పనైపోయింది. రెండున్నర నెలలపాటు విరామం లేకుండా మోగిన మైకులు..మూగబోయాయి. ప్రత్యర్థులపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో విరుచుకుపడ్డ నేతలు. ఎట్టకేలకు విశ్రమించారు. తుదిదశ పోలింగ్‌కు ప్రచార గడువు ముగియడంతో అగ్రనేతలు..ఆధ్యాత్మిక బాట పట్టారు. ఏడు విడతల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా తుది దశ ఓటింగ్ జూన్ 1వ తేదీన జరగనుంది. మొత్తం 8 రాష్ట్రాల్లో 57 స్థానాల్లో తుదిదశ పోలింగ్ జరుగుతుంది. జూన్ 4వ తేదీన వెలువడే ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గెలుపుపై అటు ఎన్డీఏ కూటమి , ఇటు ఇండియా కూటమి ధీమాతో ఉన్నాయి.లోక్‌సభ ఎన్నికల తుది ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. శనివారం సార్వత్రిక ఎన్నికల తుదిదశ పోలింగ్ జరుగుతుంది. తుది దశలో జూన్ 1వ తేదీన 8 రాష్ట్రాల్లో 57 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. 57 ఎంపీ స్థానాల్లో 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పంజాబ్ నుంచి అత్యధికంగా 328 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా..ఆ తర్వాత యూపీలో 144 మంది , బిహార్‌లో 134 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక ప్రధాని మోదీ బరిలో నిలిచిన వారణాసి నియోజకవర్గానికి.. ఏడో దశలోనే ఓటింగ్ జరగనుంది. దీంతో వారణాసి ఓటర్లను ఉద్దేశించి ప్రత్యేక సందేశం విడుదల చేశారు మోదీ. కాశీ నగరం భక్తి, శక్తి, విరక్తికి నిదర్శనమన్న మోదీ..జూన్ 1వ తేదీన కాశీ ఓటర్లు కొత్త రికార్డు సృష్టించాలని పిలుపునిచ్చారు. చివరి విడత ఎన్నికల బరిలో వారణాసిలో ప్రధాని మోదీపై.. కాంగ్రెస్ కీలక నేత అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. దీంతో కాశీలో పోలింగ్ పై ఆసక్తి నెలకొంది. అలాగే బీజేపీకి చెందిన సినీ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుండి విక్రమాదిత్య సింగ్ మండి నుండి బరిలో ఉన్నారు. గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ అభ్యర్థి రవికిషన్, సమాజ్‌వాదీ అభ్యర్థి కాజల్ నిషాద్ మధ్య పోటీ నెలకొంది. హమీర్‌పూర్ నుంచి బీజేపీ తరపున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరపున సత్యపాల్ సింగ్ బరిలో ఉన్నారు. బెంగాల్‌లోని డైమండ్ హార్బర్‌లో టీఎంసీ అభ్యర్థి అభిషేక్ బెనర్జీ, బీజేపీ అభ్యర్థి అభిజిత్ దాస్ మధ్య పోటీ నెలకొంది. బీహార్‌లోని పాటలీపుత్ర స్థానం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక చివరివిడత బరిలో నిలిచిన 904 మందిలో 199 మందికి అంటే 22శాతం మందికి నేర చరిత్ర ఉందని చెబుతోంది..అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక. కాగా, బెంగాల్‌లో ప్రతిసారి హింస చెలరేగడంతో ఈసారి ఈసీ ప్రత్యేక దృష్టి పెట్టింది. 9 స్థానాల్లో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. లోక్‌సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ ఖాయమంటున్నారు ప్రధాని మోదీ.

గెలుపుపై అటు ఎన్డీఏ కూటమి , ఇండియా కూటమి ధీమాతో ఉన్నాయి. వారణాసి నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు ప్రధాని మోదీ. తుది దశలో బిహార్‌లోని 8 లోక్‌సభ స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్‌లోని 4 స్థానాలకు, జారండ్ 3, ఒడిశా 6, పంజాబ్ 13, యూపీ 13, బెంగాల్ 9 స్థానాలతో పాటు చండీగఢ్‌లో పోలింగ్ జరగనుంది.ప్రధాని మోదీతో సహా 598 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.ఎన్నికల ప్రచారం ముగియడంతో అన్ని పార్టీలు పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాయి. యూపీ, బిహార్, జార౦ండ్ , హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి , ఇండియా కూటమి మధ్య ప్రధానంగా పోటీ ఉంది. ఒడిశా , పంజాబ్ , బెంగాల్‌లో మాత్రం త్రిముఖ పోటీ ఉంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌తో తృణమూల్ పొత్తుపెట్టుకోలేదు. మార్చిలో తమిళనాడు లోని కన్యాకుమారిలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ పంజాబ్ లోని హోషియార్‌పూర్‌లో ముగించారు. 200 సభల్లో పాల్గొన్నారు. 80 ఇంటర్వ్యూలు ఇచ్చారు. 75 రోజుల పాటు నాన్‌స్టాప్‌గా మోదీ ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి ఓటర్లకు వీడియో సందేశం ఇచ్చారు.

తుదివిడతలో ఎంత పోలింగ్ శాతం నమోదవుతుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్ర 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఆరు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఎవరిది పైచేయి అన్న విషయంపై ఇప్పటికి క్లారిటీ రావడం లేదు. పార్టీలు హోరాహోరీగా భావిస్తున్న ఈ ఎన్నికలను..ప్రజలు మాత్రం సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదు. గత ఆరు విడతల్లో నమోదైన పోలింగ్గే అందుకు నిదర్శనం. తొలి దశలో 66.14 శాతం ఓటింగ్ నమోదైంది.

# మళ్లీ తెరపైకి గ్యాంగ్‌స్టర్ నయీం కేసు

హైదరాబాద్: మళ్లీ తెరపైకి గ్యాంగ్ స్టర్ నయీం కేసు రానుంది. నయీం కేసును రీ-ఇన్వెస్టిగేషన్ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. నయీం డైరీలోని అంశాల ద్వారా నిజానిజాలను వెలికితీసే అవకాశం ఉంది. ఎనిమిదేండ్ల క్రితం (2016లో) జరిగిన ఎన్‌కౌంటర్, దానికి కొనసాగింపుగా జరిగిన దర్యాప్తు వివరాలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ కేసు రీ ఇన్విస్టిగేషన్ ద్వారా స్వాధీనమైన సొమ్ము ఎంత? అప్పటి అధికార పార్టీ నేతలకు ఏమైనా చేరిందా? నయీంతో సంబంధాలున్న పోలీస్ ఆఫీసర్లు ఎవరు? పొలిటీషి యన్లతో ఉన్న లింకులేంటి? ఇలాంటి అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. దీంతో కొద్దిమంది పోలీసు అధికారులు, బిఆర్ఎస్ నేతల్లో గుబులు పట్టుకున్నది. అచ్చంపేట ఎంఎల్ఎ డాక్టర్ వంశీకృష్ణ ఇటీవల ఈ అంశాన్ని ప్రస్తావించారు. సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అసెంబ్లీ వేదికగానే ప్రభుత్వానికి రిక్వెస్టు చేస్తానని వెల్లడించారు. దీంతో ఎనిమిదేండ్లుగా సైలెంట్‌గా ఉన్న ఈ కేసులో రానున్న రోజుల్లో కదలిక తప్పదనే సంకేతం వెలువడినట్లయింది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురు బిఆర్ఎస్ నేతలకు నయీంతో లోపాయికారి సంబంధాలు ఉండేవని, వందల ఎకరాల భూములు వీరి అజమాయిషీలో ఉన్నాయని, బినామీల పేర్లతో వీరి స్వాధీనంలోకి వచ్చాయన్నది బహిరంగ రహస్యం.

నయీం ఎన్‌కౌం టర్ తర్వాత దర్యాప్తు కోసం అప్పటి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినా కొన్ని కారణాలు, ఒత్తిడి మేరకు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టిగేషన్ జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరి ఒత్తిడి ఉన్నది? దానికి కారణాలేంటి? అప్పటి అధికార పార్టీకి ఉండే ప్రయోజనాలేంటి? ఏయే లీడర్లకు ఎలాంటి సంబధాలున్నాయి? ఇవన్నీ ఆసక్తికర అంశాలు.నయీం నుంచి స్వాధీనం చేసుకున్న డైరీలోని అంశాలను ఇప్పుడు పరిశీలిస్తే లోతైన ఆధారాలు దొరుకుతాయన్నది పోలీసుల అభిప్రాయంగా ఉంది. అప్పట్లో దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు ఇప్పటివరకూ



వివరాలను బహిర్గతం చేయలేదు. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 200 కేసులు నయీంకు వ్యతిరేకంగా నమోద య్యాయి. సుమారు 125 మందిని పోలీసులు అప్పట్లో అరెస్టు చేశారు. నయీంతో సంబంధాలున్నాయని, సెటిల్‌మెంట్ల పేరుతో భూములు ఆక్రమించారన్నది ప్రధాన ఆరోపణ. పోలీసులు సుమారు రూ. 100 కోట్ల మేర ఆస్తుల్ని సీజ్ చేసినట్లు అప్పట్లో చెప్పినా, దానికి చాలా ఎక్కువ మొత్తంలోనే దొరికిందని, అది లెక్కల్లోకి రాకుండా పోయిందని, ఎవరి చేతుల్లోకి వెళ్లాయోననే అనుమానాలు దీర్ఘకాలంగా ఉన్నాయి.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం ఈ కేసు విషయాన్ని ప్రస్తావించడానికి ఎవరూ సాహసం చేయలేకపోయారు. నయీంకు సంబంధించిన కేసుల్లో 18 చార్జిషీట్లు కోర్టుల్లో దాఖలయ్యాయి. దాదాపు 800 మందికిపైగా సాక్షులను పోలీసులు విచారించారు. ఇందులో వంద మందికి పైగా కస్టడీలోకి తీసుకుని ప్రశ్నలవర్షం కురిపించి వివరాలను పోలీసులు రాబట్టారు. నయీంతో ప్రత్యక్షంగా సంబంధాలున్న 18 మందిని అప్పట్లోనే అరెస్టు చేసి, పిడియాక్టు కింద కేసులు నమోదు చేశారు. నయీం ఎన్‌కౌంటర్ తర్వాత కొన్ని వారాల పాటు పోలీసు దర్యాప్తులో హడావిడి కనిపించినా, ఆ తర్వాత చడీ చప్పుడు లేకుండా సైలెంట్ కావడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ కేసు గురించి ఓపెన్‌గా మాట్లాడుకోడాని కి కూడా చాలా మందికి ధైర్యం చాలలేదు. అటు పోలీసులు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించడానికి నిరాకరించారు. అప్పటి ప్రభుత్వం ఈ కేసు వివరాలు తెలిసిన కొద్దిమంది పోలీసుల్ని లూప్‌లైన్‌లోకి నెట్టేసింది. నయీంకు పోలీసు ఆఫీసర్లతోపాటు అప్పటి ప్రభుత్వం నుంచి ఉన్న అండదండలతో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని భువనగిరి జిల్లాల్లో తనదైన సామ్రాజ్యాన్ని నెలకొల్పుకున్నారు.దందాలు చేయడం, సెటిల్‌మెంట్ల పేరుతో భూముల ఆక్రమణ, పేదలను బెదిరించడం, ఇలాంటి అనేక అరాచకాలకు పాల్పడ్డాడు. ఎన్‌కౌంటర్ తర్వాత పోలీసులు స్వాధీనం చేసుకున్న డైరీలోని అంశాలు బయటకు పొక్కలేదు. నయీం నుంచి స్వాధీనం చేసుకున్న వందల కోట్ల రూపాయల ఆస్తులు, భూముల పత్రాలు ఏమై పోయాయో మిస్టరీగానే ఉండిపోయింది. నయీంకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఎన్‌కౌంటర్ తర్వాత ఆయనతో సంబంధాలున్న అనేక మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు.ఇప్పుడు హఠాత్తుగా అచ్చంపేట ఎమ్మెల్యే నయీం కేసు రీ-ఇన్వెస్టిగేషన్ డిమాండ్‌ను తెరపైకి తేవడంతో ప్రభుత్వం ఈ దిశగా రానున్న రోజుల్లో అడుగులు వేయనున్న దనే సంకేతం వెలువడినట్లయింది. అచ్చంపేట మాజీ ఎంఎల్ఎ గువ్వల బాలరాజుకు నయీంతో సంబంధాలున్నాయని, ఈ వ్యవహారం బహిర్గతం కావాలంటే ఆ కేసును ప్రభుత్వం మరోసారి దర్యాప్తు చేయడం అవసరమని డాక్టర్ వంశీకృష్ణ ఇటీవల మీడియాతో వ్యాఖ్యానించారు. నయీం కేసును తిరిగి దర్యాప్తు చేయడం ద్వారా బిఆర్ఎస్ నేతలకు ఎలాంటి సంబంధాలున్నాయన్నది తేటతెల్లమవుతుందని, అందువల్లనే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతానని నొక్కిచెప్పారు. త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తానని, పోలీసు దర్యాప్తుకు ఆదేశించి పూర్తి వివరాలను వెలికి తీయాలని కోరుతానని డాక్టర్ వంశీకృష్ణ వెల్లడించారు.

## తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన.. ఇకపై ప్రైవేట్ స్కూళ్లలో యూనీఫాం, బూట్లు, షూ అమ్మకాలు నిషేధం!

హైదరాబాద్: యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టుల అమ్మకాల పేరిట తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రైవేట్ స్కూళ్ల అక్రమాలపై ప్రభుత్వం కొరడా విధించింది. స్టేషనరీ, పుస్తకాలు వంటి వాటిని లాభాపేక్ష లేకుండా అమ్ముకోవాలని తెలిపింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు హైదరాబాద్ డీఈవో ఆదేశాలు జారీ చేశారు. తాజా ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాం, షూ, బుక్స్, స్టేషనరీ అమ్మకూడదు.ఈ నిబంధన హైదరాబాద్ జిల్లాలో నడుస్తున్న రాష్ట్ర పాఠశాలలతోపాటు %జదీూజు, ×జూజు% పాఠశాలలకు కూడా వర్తిస్తుంది. ఈ పాఠశాలల ప్రాంగణాల్లో యూనిఫారాలు, షూ, బెల్ట్ మొదలైనవాటిని విక్రయించకూడదు. కోర్టు ఆదేశాల ప్రకారం.. పాఠశాల కౌంటర్‌లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలు ఏవైనా ఉంటే అవి వాణిజ్యేతరంగా, లాభాపేక్ష లేకుండా ఉండాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేందుకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అన్ని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో యూనిఫారాలు, షూ, బెల్ట్ మొదలైనవాటిని అమ్మకుండా చూసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## యుపిలో ఎండదెబ్బ..ఆరుగురు హోంగార్డుల మృతి

ఉత్తరప్రదేశ్: మాడు పగులగొట్టే ఎండలు, గుక్కతిప్పుకోనివ్వని ఉక్కపోతలు, పైగా ఎన్నికల విధులు నడుమ ఉత్తరప్రదేశ్‌లో డస్సిపోయిన స్థితిలో ఆరుగురు హోంగార్డులు ప్రాణాలు వదిలారు. ప్రత్యేకించి ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రతలు విపరీత స్థాయికి చేరాయి. వడగాడ్పులతో పరిస్థితి దిగజారింది. కాగా ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల డ్యూటీలు నిర్వహిస్తున్న హోంగార్డుల పరిస్థితి నరకం అయింది. ఎండదెబ్బలను తట్టుకునే సరైన ఏర్పాట్లు లేని డ్యూటీల క్రమంలో మీర్జాపూర్‌లో ఆరుగురు చనిపోయ్యారని వెల్లడైంది. రాజస్థాన్, ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాలోనూ పలువురు మృతి చెందారు. మీర్జాపూర్‌లో 23 మంది వరకూ హోంగార్డులు ఎండతీవ్రతతో ఆసుపత్రి పాలయినట్లు మీర్జాపూర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్‌బి కమల్ విలేకరులకు తెలిపారు.వీరిలో ఆరుగురు మృతి చెందినట్లు, మిగతావారికి చికిత్స జరుపుతున్నట్లు వివరించారు. బిపి పెరగడం, గుండె సంబంధిత సమస్యలు, ఇతరత్రా అవలక్షణాలతో వీరు చికిత్స పొందుతున్నారు. ఇక ఇద్దరు జవాన్ల పరిస్థితి విషమంగా ఉందని కూడా తెలిపారు. అగ్నిమాపక దళం సిబ్బంది కూడా ఎక్కువగా ఎండదెబ్బకు గురవుతోంది. ఉత్తర భారతంలో ఎండ తీవ్రతతో కూలీలు, రిక్షావాలాలు, ఇతర శ్రామికుల పరిస్థితి దారుణంగా మారింది. ఎర్రటి ఎండల్లోనే వారు పనికి దిగాల్సి రావడంతో , నిర్ణీత ఆదేశాల ప్రకారం వారు మధ్యాహ్నం మూడు వరకూ రెస్ట్‌లో ఉండాలి. కానీ దీనిని ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. దీనితోనే ప్రాణాలకు గండం ఏర్పడుతోంది.

## జూన్ 2న భారీగా ట్రాఫిక్ మళ్లింపులు.. ట్రాఫిక్ ఆంక్షలివే

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి జూన్ 2వ తేదీకి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రాష్ట్ర ఆవిర్భావ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటుండడంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కారణంగా జూన్ 2న గన్ పార్క్, నాంపల్లి, పరేడ్ గ్రౌండ్స్‌లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.రవీంద్ర భారతి జంక్షన్ వద్ద సైఫాబాద్ ఓల్డ్ పీఎస్ నుంచి %ఝూ% వైపు వెళ్లే ట్రాఫిక్ ను ఇక్బాల్ మినార్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.ఏఆర్ పెట్రోల్ పంప్ %-% నాంపల్లి టీ జంక్షన్ నుంచి రవీంద్ర భారతి వైపు వచ్చే ట్రాఫిక్ ను ఏఆర్ పెట్రోల్ పంప్ వద్ద మళ్లించి బీజేఆర్ విగ్రహం వైపునకు పంపిస్తారు.

ఈ ప్రాంతాల్లోకి ట్రాఫిక్ నిషేధం (జూన్ 2 ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు)%వాహనదారులు పంజాగుట్ట %-% గ్రీన్‌ల్యాండ్స్ %-% బేగంపేట నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్, పరేడ్ గ్రౌండ్ చుట్టుపక్కల రోడ్ల వైపు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. టివోలి ఎక్స్ రోడ్స్ నుండి ప్లాజా ఎక్స్-రోడ్స్ మధ్య రహదారి కూడా మూసివేసి ఉంటుంది.

చిలకలగూడ ఎక్స్ రోడ్స్, ఆలుగడ్డ బావి ఎక్స్ రోడ్స్, సంగీత్ ఎక్స్ రోడ్స్, వైఎంసిఏ ఎక్స్ రోడ్స్, (5) ప్యాట్నీ ఎక్స్ రోడ్స్, ఎస్‌బిహెచ్ ఎక్స్ రోడ్స్, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకర్ ఉపకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్ఘేరి ఎక్స్ రోడ్లు ఎక్స్ రోడ్స్, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోవెన్‌పల్లి ఎక్స్ రోడ్స్, రసూల్‌పురా, బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు ప్రకటన విడుదల చేశారు.

రైల్వే స్టేషన్ లేదా బస్ స్టేషన్ లకు చేరుకోవాల్సిన వారు మెట్రో రైలు సర్వీసును ఉపయోగించుకోవాల్సిందిగా ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు.. 16 ఛానళ్లపై బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్, : కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న పలు మీడియా ఛానళ్లపై బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. బంజారాహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌లో పార్టీ తరపున బాల్క సుమన్ ఫిర్యాదు చేశారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ ఇమేజ్ దెబ్బతీసేలా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో పాటు పలు మీడియా ఛానళ్లు అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాల్క సమన్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న మీడియా ఛానళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాల్క సుమన్ కోరారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ పేరును ఈడీ ప్రస్తావించినట్లు నిరాధార ఆరోపణలను కొన్ని ఛానళ్లు ప్రసారం చేశాయని తెలిపారు.ఈ విషయంలో 16 న్యూస్ ఛానళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సు రద్దు

## -మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్



**తొలి అక్షరం/దంతాలపల్లి,మే31:**దంతాలపల్లి మండలం విత్తన పురుగుల మందుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ లో భాగంగా దంతాలపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.స్టాక్ రిజిస్టర్లు,స్టాక్ బోర్డులు,రసీదు బుక్కులు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది.గుర్తింపు పొందిన డీలర్ల ద్వారా మాత్రమే విత్తన కొనుగోలు చేయాలని లూజ్ విత్తనాలు ఎట్టి పరిస్థితిలో కొనవద్దు అని రైతులకు సూచించారు.

విత్తనాలు కొన్న రషీదును సంతకాలతో సహా విత్తన సంచులను పంట పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విత్తన డీలర్లు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా సంతకంతో కూడిన రసీదులు అందించాలని తెలిపారు.స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులలో నమోదు చేయాలని అన్నారు.నకిలీ,గడువు ముగిసిన విత్తనాలు విక్రయించినచో శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగినది.

# రఘునాథ పాలెం గ్రామానికి మూడు ట్రిప్పులు బస్సు నడపాలి

## -ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే31:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామానికి ఇదివరకు టీఎస్ ఆర్టిసి బస్సు ఆరు ట్రిప్పులు వచ్చేది.కానీ ప్రస్తుతం రెండు ట్రిప్పులు మాత్రమే వస్తున్నాయి.ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి మాత్రమే వస్తున్నాయి.అందువల్ల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున నైట్ హాల్ట్ ట్రిప్ వేపించి కనీసం 3 ట్రిప్స్ వేపించగలరని కోరుతున్నాము.ఇండ్లు లేని పేదలు చాలామంది ఉన్నారు.100 ఇండ్లు ఇప్పించ గలరని కోరుతున్నాం.రఘునాథపాలెం నుంచి గుండేపూడి 3కిలో మీటర్లు బిటి రోడ్డు వేయించగలరని కోరుతున్నాం.రఘునాథ పాలెం టు జుపెడ పెండింగ్ 1కిలో మీటర్లు బిటి రోడ్డు అర్హులు అయినవారికి రేషన్ కార్డుల పెన్షన్లు అంతర్గత సిసిరోడ్స్ 1.5కిలో ఇప్పిస్తే గ్రామంలో సౌకర్యంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్ వినతి పత్రం అందజేశారు.

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి జాతర సందర్భంగా కోలాట పోటీలు



**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే31:**శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల జాతర సందర్భంగా మండలంలోని రావులపెంట గ్రామంలో కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు.జూన్ 5వ తేదీ నుండి ఏడో తారీఖు వరకు తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి 14వ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా 5న సుప్రభాత సేవ,ఆరవ తేదీన గణపతి పూజ గణపతి హోమం ఏడవ తేదీన బోనాలు కళ్యాణం నిర్వహించనున్న ట్లు తెలిపారు.జాతర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి కలవారు రూ.500 రూపాయల రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. కోలాట పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.25 వేల నూటపదహార్లు,రెండవ బహుమతిగా రూ.20వేల 116 లు,మూడో బహుమతిగా రూ.15వేల 116,నాలుగవ బహుమతిగా రూ.10వేల 116,ఐదవ బహుమతిగ ఏడువేల నూట పదహారు,ఆరో బహుమతిగ ఐదు వేల నూట పద ఆరు రూపాయలు బహుమతిగా ఇవ్వనట్లు ఆలయ కమిటీ సభ్యులు జిన్న నాగిరెడ్డి, అవిరేండ్ల వేణు తెలిపారు. సమాచారం కోసం 9948423001, 9912461744, 7981517452,7075884483 నెంబర్లు సంప్రదించగలరని కోరారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## -తాహసిల్దార్ నాగరాజు,ఎస్సై సతీష్



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే31:**నర్సింహులపేట మండలంలో అన్ని ఫెర్టిలైజర్ షాపులలోకలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేయడం జరిగింది.అనంతరం తాసిల్దార్ సిహెచ్ నాగరాజ్ మాట్లాడుతూ...ఫర్టిలైజర్ షాపులో తనిఖీలో భాగంగా లైసెన్సులు,బిల్ బుక్స్,రైతు విక్రయ నమోదు రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్స్, స్టాక్ బోర్డు వివరాలు తనిఖీ చేయడం జరిగింది.

డీలర్లకు సూచనలు చేయడం జరిగింది.ఎమ్మార్పీ రేటుకు మాత్రమే అమ్మాలి.బిల్ మీద విత్తనానికి సంబంధించిన పూర్తి డీటెయిల్స్ రాసి ఇవ్వాలి.

డిమాండ్ ఉన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అనుమతి లేని విత్తనాలు మరియు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే లైసెన్సు రద్దు చేయడంతోపాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది.గ్రామాల్లో నేరుగా విత్తనాలు విక్రయించడం నిషేధం అందుకు విరుద్ధంగా ఎవరైనా విక్రయించినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.మిర్చి విత్తనాలు అమ్మే డీలర్లు విత్తనానికి సంబంధించిన జీవోటీ సర్టిఫికెట్ కలిగి ఉండవలెను.విత్తనాల భౌతిక నిల్వలు బిల్ బుక్స్,స్టాక్ పుస్తకములలో గల నిల్వలతో సరిపోవలెను.

పై విషయాలు అన్నీ డీలర్లు అందరూ కచ్చితంగా పాటించాలని చెప్పడం జరిగింది.లూజ్ విత్తనాలు కొనవద్దు రైతులు గమనించగలరు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సతీష్,మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న ఎన్నికలప్పుడే వచ్చే టైపు కాదు

**-పాలేరు నా సొంతిల్లు..**

**చక్కబెట్టుకునే బాధ్యత నాది**

**-మూడేళ్లలోపే అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు**

**-ఏడాదిలోపు రోడ్లు,డ్రైనేజీలు పూర్తిచేయిస్తా**

**-తాగునీరు,సాగునీరుకి ఇబ్బందులు రానివ్వను**

**-తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే31:**ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లకోసం వచ్చే టైపు మీ శీనన్న కాదనీ ఇప్పుడు ఎన్నికలు లేవు ఓట్లు అడగాల్సిన అవసరం లేదు.మీ ఆశీస్సులు దీవెనలతో ఇక్కడి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయిన నేను మీ సమస్యలెంటో నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కారించేందుకు వచ్చాను.మీరు నాకిప్పుడు నేరుగా ప్రతి వినతిని అందిస్తే పరిశీలించి వాటిన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కారింపజేసేందుకు కృషిచేస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి,ఎర్రగడ్డ, గోపాలపురం,తిమ్మక్కపేట, తాళ్లచెర్వు,బీరోలు,ఏలువారి గూడెం, బంధంపల్లి, బచ్చోడుతండా,సోలిపురం,రాజారాం,పైనంపల్లి, జూపెడ,కాకరవాయి,సుద్దవాగుతండా,ముజాహిద్ పురం,ఏనుకుంట తండా,మంగళిబండతండా, రఘునాథపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ఇళ్ళు, రేషన్ కార్డు,పెన్షన్లు,రోడ్లు,కరెంటు,డ్రైనేజీలు తదితర సమస్యల పై ఇచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు.ఆ వివరాలు ఆయన మాటాల్లోనే...పాలేరు నా సొంతిల్లు చక్కబెట్టుకునే బాధ్యత నాదే అని అన్నారు.మీ ఇంటి పెద్దకొడుకుగా నన్ను భావించి అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి మంత్రిగా తనకు అవకాశం కలిగేలా సహకరించిన మీ రుణం తప్పకుండా తీర్చుకుంటాఅని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలో ప్రతీ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇంటి మంత్రిని నేనే కాబట్టి పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ మూడేళ్లలోపే ఇల్లు దక్కేలా చూస్తానని మీకు హామీ ఇస్తున్నా అని నియోజకవర్గ ప్రజలకు భరోసానిచ్చారు.

అదేవిధంగా ఏడాదిలోపే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు,డ్రైనేజీలు పూర్తిచేయిస్తా అని అన్నారు. తాగునీరు,సాగునీరుకి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాననీ అన్నారు.విద్యా,వైద్యం,ఆరోగ్యం ఇలా ఏ రకమైన సమస్య వచ్చినా తీర్చే బాధ్యత నాదంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ,రామ సహాయం నరేష్ రెడ్డి,ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్,జడ్పీటిసి బెల్లం శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ,వైస్ ఎంపీపీ బుద్ధ వంశీకృష్ణ,మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్,ప్రముఖ వ్యాపారవేత్త బుద్ధ కనకయ్య,గంద్ర గోపాలరావు,ఉన్నం రాజశేఖర్,మందడి ఇజ్రాయిల్,గుగ్గిళ్ళ అంబేద్కర్,సిరి గద్దె ఉపేందర్,మద్దినేని మధుసూదన్,పత్తి నాగేశ్వరరావు,వాంకుడోత్ హుస్సేన్,షేక్ మల్సూర్, కర్నాటి రాజేంద్రప్రసాద్,రామ సాయం జయసింహారెడ్డి, గుండా రఘురాం రెడ్డి,కొప్పుల రాంరెడ్డి,కమటం లక్ష్మణ్,షేక్ జానీ బాబు,బూరుగు లచ్చయ్య,దామల్ల ఉపేందర్,బూరుగు ఆటో లక్ష్మణ్,చింతిరాల ఉపేందర్, భయ మల్లయ్య,మట్టపల్లి చంద్రారెడ్డి,ఆత్మకూరు కోటయ్య,కందుకూరు రుక్మాచారి,మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి,పానుగంటి పుల్లారెడ్డి,పొదిలి ప్రేమ్ కుమార్,బత్తుల రాధాకృష్ణ,మొక్కపాటి నాగేశ్వరరావు, జోగుపర్తి పూర్ణయ్య,మొక్కపాటి రంజిత్,పులకాని శ్రీను,ఉప్పునూతల నాగేశ్వరరావు,తగడబోయిన కృష్ణ, కట్కూరి శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిటిసి కొత్తపల్లి సరిత, దూదిమెట్ల వెంకట్,జాల కిరణ్,మెట్టు రవీందర్,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలతలతో సంబంధం లేకుండా కూలిలకి రూ.600 రోజువారీ కూలి చెల్లించాలి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శినారి ఐలయ్య



**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే31:**ఉపాధి హామీ పథకంలో కొలతలతో సంబంధం లేకుండా కూలిలకి రూ.600 రోజువారీ కూలి చెల్లించాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శినారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై దామరచర్ల ఎంపీడీవో కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య మాట్లాడుతూ..2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తూ కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ,పనిలో కఠిన నిబంధనలు పెట్టి వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందని విమర్శించారు.ఇప్పటికే బెంగాల్,ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం రద్దు చేసిందని కేంద్ర ప్రభుత్వం 333 జీవో తెచ్చి ఉదయం,సాయంత్రం ఫోటో అప్లోడ్ చేయాలని,కూలీల జాబు కార్డు,ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఫోన్ నెంబర్లను ఆన్లైన్లో లింక్ చేయాలని కొత్త కొత్త నిబంధనలు పెట్టి కార్మికులకు ఉపాధి లేకుండా చేయడమే అన్నారు.ఉపాధి కల్పించడానికి తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కొలతలు పెట్టి,కొత్త నిబంధనలు తెచ్చి కూలీ గిట్టకుండా ప్రభుత్వం నిర్ణయించిన రూ.300 రూపాయలు ఏ గ్రామంలో ఇవ్వటం లేదని పెరిగిన ధరలతో పోల్చుకున్నప్పుడు రోజుకూలీ కనీసం రూ.600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలోకి యంత్రాలు ప్రవేశించడంతో పని దినాలు తగ్గిపోయాయని తద్వారా వలస బాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.కాబట్టి కూలీలను ఆదుకోవాలంటే సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు.వారం వారం పే స్లిప్పులు,ఇచ్చి చేసిన పనికి డబ్బులు ఇవ్వాలనీ,రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్ ను పునరుద్ధరించాలనీ,పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంటు,మంచినీళ్లు, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలనీ ఉపాధి కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని,పని ప్రదేశంలో వడదెబ్బకు గానీ,ఇతర ప్రమాదాలతో చనిపోతే 20 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇల్లుట్ల సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు గుడ్డు బాల సైదులు,జిల్లా కమిటీ సభ్యులు పెంటమల్ల సుకన్య,మండల కార్యదర్శి అందుగుల హనుమంతు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు వినోద్ నాయక్,సిఐటి మండల కన్వీనర్ దయానంద్ పాల్గొన్నారు.

# ప్రజల పశుపక్షాదుల ఆరోగ్యానికి హానీ కలిగిస్తున్న మిర్చి

# ఫ్యాక్టరీ నీ వెంటనే మూసివేయాలి

**-ఫ్యాక్టరీ నుండి లీకైన రసాయనాల ఘాటుతో ప్రజల అవస్థలు**

**-ప్రాణాలు పోతున్న యాజమాన్యం పట్టించుకోవట్లేదని ఆగ్రహం**

**-స్థానిక నాయకులు అమ్ముడుపోయారని మండిపాటు**

**-కంపెనీ ముందు బైఠాయించిన మూడు వందల మంది మరిపెడ ప్రజల ఆందోళన**

**-పోలీసుల చొరవతో ఫ్యాక్టరీ తాత్కాలికంగా మూసివేత**



**తొలి అక్షరం/మరిపెడ,మే31:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రానికి సమీపంలో గత కొన్నేళ్లుగా మరిపెడ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మిర్చి ఫ్యాక్టరీనీ వెంటనే మూసివేయాలంటూ మరిపెడ ప్రజలు భారీ ఆందోళన నిర్వహించారు.సుమారు మూడు వందల మంది గ్రామస్తులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని కంపెనీలోని ఉద్యోగస్తులను,కార్మికులను బయటకు పంపించి కంపెనీ గేటు ముందు బైఠాయించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత రెండు రోజులుగా మరిపెడ పట్టణ అతి సమీప కంపెనీలోని రసాయనాలు లీకై,బయటకు రావడంతో మరిపెడలోని ప్రజలంతా దగ్గు,తుమ్ములతో పాటు తీవ్ర ఆయాసం వంటి రుగ్మతలకు గురయ్యారని తెలిపారు.గత ఐదేళ్లుగా ఇదే రీతిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని వండిపడ్డారు.ఫ్యాక్టరీ నిర్మాణమునకు ముందు బిస్కెట్ కంపెనీని ఏర్పాటు చేస్తామని ప్రజలను నమ్మించి మిర్చి ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పటి పాలకులు డబ్బులకు కక్కుర్తి పడి ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులిచ్చారని,నేడు ఆ కంపెనీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజులుగా ప్రజలు ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని యాజమాన్యానికి తెలిపిన ఎవ్వరు కూడా స్పందించకుండా మొహం చాటేసారని తెలిపారు.స్థానిక నాయకులు కూడా పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు.ఫ్యాక్టరీ నుండి వెలువడే రసాయనాల ప్రభావం చుట్టూ మూడు కిలో మీటర్ల వరకు వ్యాపించి పర్యావరణాన్ని కలుషితం అవుతుందన్నారు.ఇప్పటికే ఫ్యాక్టరీ నుండి వెలువడే వ్యర్థాల ప్రభావంతో సమీప నల్ల చెరువు ఎందుకు పనికి రాకుండా పోయిందని వాపోయారు.నల్ల చెరువులను చేపలు రసాయనాల ప్రభావంతో నాణ్యతలేమిగా ఉంటున్నాయని తెలిపారు.చెరువు నీటిని తాగిన పశువులు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణ సమీపంలో ఏర్పాటు చేసిన మిర్చి ఫ్యాక్టరీని వెంటనే మూసివేసి ప్రజలను కాపాడాలని అధికారులను కోరారు.ఇప్పటికే అనేకమార్లు అధికారులకు ఈ విషయంపై మొరపెట్టుకున్న చర్యలు శూన్యమని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫ్యాక్టరీని మూసివేయాలని లేనట్లయితే ఆందోళన తీవ్రతరం చేస్తామని మరిపెడ ప్రజలు హెచ్చరించారు.కాగా ఆందోళన ఉధృతం అవుతుండడంతో మరిపెడ సీఐ హాతీరాం నాయక్, ఎస్సైలు తాహిర్ బాబా,సంతోష్ కుమార్ లు తమ సిబ్బందితో సంఘటన స్థలికి వచ్చి ఆందోళనకారులతో చర్చించారు.విషయాన్ని యాజమాన్యానికి అధికారులకు తెలియజేస్తామని అప్పటివరకు తాత్కాలికంగా విద్య హెర్బల్ కంపెనీ మూసివేస్తామని చెప్పి ఆందోళనకాలను శాంతింప చేశారు.

ఈ ఆందోళనలో గంట్ల మహిపాల్ రెడ్డి,అజీజ్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,అలువాల ఉపేందర్, ఐనాల పరిశ్రమలు,రేఖ రమేష్,ఉప్పల సతీష్,షేక్ మీరా హుస్సేన్,గంధసిరి మహేష్,గుండగాని నరేష్, అప్సర్, గంధం వీరన్న,శివ,ఏడెల్లి వెంకన్న,అనుముల లక్ష్మయ్య, శివశంకర్,వీరారెడ్డి,పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో ధూమపానము చేయడం నిషేధం

**-రూపాయలు 100 నుండి 1000 వరకు జరిమానా**

**-జిల్లా వైద్య,ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే31:**సిగరెట్లు,బీడీలు,చుట్టల రూపంలో పొగతాగడం పొగాకు ఉత్పత్తులను తినడం ఇప్పుడు చాలా మందికి అలవాటుగా మారిందనీ వీటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ హెచ్చరిస్తున్నా కూడా ఈ అలవాటు నుంచి బయటపడటం లేదనీ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా అది ఆరోగ్యానికి హానికరమని ఇది శరీరంలోని అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి పేర్కొన్నారు.ఐడిఓసి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ...ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)ప్రతి సంవత్సరం మే 31వ తేదీన యాంటీ టొబాకో డే (పొగాకు వ్యతిరేక దినోత్సవం) ను నిర్వహిస్తోంది. దీన్ని ప్రపంచ నో టొబాకో డే గానూ పిలుస్తారని పొగాకు వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రమాదాలను మే-31న వివిధ కార్యక్రమాల రూపంలో వివరించడం జరుగుతుందని వరల్డ్ నో టొబాకో డే నిర్వహించాలని 1987 ఏప్రిల్ 7వ తేదీన తీర్మానాన్నిడబ్ల్యూహెచ్ఓ ఆమోదించిందని 1988 మే 31వ తేదీ నుంచి ప్రతి సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు.ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం.యువత పట్ల పొగాకు పరిశ్రమ మార్కెటింగ్ లక్ష్యము భయంకరమైన ధోరణి వైపు దృష్టి సారించింది. విస్తృతమైన సోషల్ మీడియా నిరంతరం వివిధ ప్రచార మాద్యమాల ద్వారా యువకులు పొగాకు ఉత్పత్తుల ఆకర్షణకు గురి చేస్తున్నారు.ఇది వారి ఆరోగ్యానికి మరియు శ్రేయస్సుకు గణనీయమైన ముప్పును కలిగిస్తుంది.చాలా దేశాలలో 13-15 సంవత్సరాల వయస్సు గల పిల్లలు పొగాకు నికోటిన్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని దేశ సర్వేలు స్థిరంగా చూపిస్తున్నాయి.యువతలో ధూమపానం ప్రబలంగా ఉంది మరియు కొన్ని దేశాలలో పెరుగుతోంది. 13 మరియు 15 సంవత్సరాల మధ్య వయస్సు గల 38 మిలియన్ల కంటే ఎక్కువ మంది యువకులు ఏదో ఒక రకమైన పొగాకును ఉపయోగిస్తున్నారు.2022లో 15 నుండి 24 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారితో జనాదరణ పొందిన ఇటీవలి షోలలో పొగాకుతో కూడిన దృశ్యాలు 110 శాతం పెరిగాయి,తరచుగా ధూమపానాన్ని ఆకర్షణీయంగా కూల్‌గా చిత్రీకరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సిఓటిపిఎ,సిగరెట్ అండ్ ఆధార్ టుబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలనీ,సెక్షన్ 4 ప్రకారము బహిరంగ ప్రదేశాలలో ధూమపానము చేయడం నిషేధం సెక్షన్ 6 ప్రకారము విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం చట్టం సెక్షన్ 7 చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తులను అమ్మరాదని తెలుపుతూ పోలీస్ శాఖ వారి సమన్వయంతో జిల్లాలో దాడులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ...పొగ తాగడం,పొగాకు సంబంధిత పదార్థాలు నమలడం,మద్యపానం అలవాటుకు దూరంగా ఉండాలని,పొగ తాగుతున్న వారికి కూడా దూరంగా ఉండాలని సిగరెట్ల నుంచి వచ్చే పొగ పీల్చకూడదని ఆయన పేరుకొన్నారు.2003లో డబ్ల్యూహెచ్ఒ సదస్సులో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం 2005 నుంచి అన్ని దేశాల్లోనూ బహిరంగ ప్రదేశాలు,ప్రయాణాలు,పని ప్రదేశాలలో పొగతాగడాన్ని నిషేధించారు.అలాగే పొగతాగడం వలన కలిగే నష్టాలను సిగరెట్ ప్యాకెట్లపై హెచ్చరిక రూపంలో పెద్దగా బొమ్మలతో ముద్రిస్తున్నారనీ, పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్ను విధించడం ద్వారా వాటి ధరలు పెంచారు. అయినప్పటికీ పొగతాగడాన్ని, పొగాకు నమలడాన్ని చాలా మంది మానుకోకుండా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.

క్యాన్సర్ కేసుల్లో 85 శాతం పొగతాగడం వల్ల వచ్చినవే అని ప్రపంచ ఆరోగ్య సంస్త గణాంకాలు తెలుపుతున్నాయని పొగ తాగే వారితో పాటు పక్కనుండి ఆ పొగ పీల్చేవారు కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పును ఎదుర్కొంటున్నట్లు మొత్తం లంగ్ క్యాన్సర్ కేసుల్లో 20 నుంచి 25 శాతం దాకా పొగ తాగని వారివే ఉంటున్నట్లు తేలిందని అందుకే ధూమపానం చేసేవారికి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి,జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్,హెల్త్ ఎడ్యు కేటర్ లు,మహేందర్ రెడ్డి,కేవి రాజు,గీత సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్,డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్,ఫహీముద్దీన్,లింగారెడ్డి టి,బీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమశ్వేత,అశోక్, ఎన్‌హెచ్ఎం డిపిఓ రుక్మొద్దీన్,డిడిఎం సౌమిత్,డిఏఓ వసంత రాజకుమార్,సావిత్రీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పొగతాగడం వల్ల శరీరంలోని అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది

**-హెచ్పి అన్వేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే31:**పొగతాగడం వల్ల శరీరంలోని అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్ పి అన్వేష్ అన్నారు.శుక్రవారం ఎస్సీ కాలనీలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రతి సంవత్సరం మే 31వ తేదీన 'యాంటీ టొబాకో డే (పొగాకు వ్యతిరేక దినోత్సవం)'ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రసన్నకుమారి,కృష్ణవేణి, ఆశ వర్కర్లు వెంకటలక్ష్మి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుచూపులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే31:**

పోరుముగిసింది..ఫలితాలు రావలసివుంది
పాలకపక్షమెవరో పెట్టెలలో పేరు నిక్షిప్తమైవుంది
కానీ మనకంటే మరీ మరీ కాచుకుచూసే
కూటములు రెండున్నయ్ నమ్మండి
పక్క దేశాలు పాక్,చైనా..!!
అనుకూల వర్గాలు పగ్గాలుచేపట్టాలని,
బెట్టింగ్ బాబులు తాము పందెం కాసిన
బాబులే అధికారం అందలమెక్కాలని
మనమంతా కోరుకుందాం...మనసారా
జనస్వామ్యమే గెలవాలని,
ప్రజాతంత్రమే పారాలని..!

**-శ్యామ్ తెన్నేటి**

# 76 రోజులు.. 206 సభలు.. 80 ఇంటర్వ్యూలు..

# తన రికార్డును తానే అధిగమించిన ప్రధాని మోదీ



ఢిల్లీ: 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. మార్చి 16న ప్రారంభమైన 18వ లోక్‌సభ ఎన్నికల కథ..ఎట్టకేలకు తుది అంకానికి చేరుకుంది. ఇప్పటికే ఆరు దశల పోలింగ్ పూర్తికాగా..చివరిదైన ఏడోదశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న వారణాసి నియోజకవర్గంలో చివరి దశలో పోలింగ్ జరగనుంది. అయితే మూడో విజయం సాధించి ప్రధానమంత్రిగా హాట్రిక్ సాధించాలని నరేంద్ర మోదీ ధృఢ సంకల్పంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.%2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. మార్చి 16న ప్రారంభమైన 18వ లోక్‌సభ ఎన్నికల కథ..ఎట్టకేలకు తుది అంకానికి చేరుకుంది. ఇప్పటికే ఆరు దశల పోలింగ్ పూర్తికాగా..చివరిదైన ఏడోదశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న వారణాసి నియోజకవర్గంలో చివరి దశలో పోలింగ్ జరగనుంది. అయితే మూడో విజయం సాధించి ప్రధానమంత్రిగా హాట్రిక్ సాధించాలని నరేంద్ర మోదీ ధృఢ సంకల్పంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్డీయే కూటమిని మూడవ సారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారాన్ని తన భుజస్కందాలపై వేసుకున్నారు. తీవ్ర ఎండల్లో 206 ర్యాలీలు, రోడ్‌షోలు మరియు కార్యక్రమాలను నిర్వహించారు. ఆలాగే 80 మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఏడు దశలుగా జరిగిన ఎన్నికల్లో విభిన్న కథనాలను ఆయన ప్రజల ముందు ఉంచారు. 2019 కంటే ఈ సారి 64 కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొని ప్రధాని తన రికార్డును తానే బద్దలు కొట్టారు.

ప్రధానిమోదీ దేశవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేశారు. ఒక్కో రోజు మూడు నుంచి ఐదు సభల్లో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత నుంచి ఈ రెండున్నర నెలల్లో ప్రధాని దాదాపు 206 ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. 80 ఎంపీ స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 31 సభలు నిర్వహించిన మోదీ.. ఆ తర్వాత బీహార్‌పై దృష్టిపెట్టి 20 ర్యాలీల్లో పాల్గొన్నారు. ఇక మహారాష్ట్రలో 19, పశ్చిమ బెంగాల్‌లో 18 ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. దక్షిణాదిలోనూ బలం పెంచుకోవాలని చూస్తున్న కమలదళం..ప్రచారంలోనూ ఆ దిశగా వ్యూహాలు అమలు చేసింది. ఇక్కడి ఐదు రాష్ట్రాల్లో ప్రధాని 35 ర్యాలీలు నిర్వహించారు. అత్యధికంగా కర్ణాటక, తెలంగాణలో 11, తమిళనాడులో 7 సార్లు ప్రచారం సాగించారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఈ ఎన్నికల్లో చివరి బహిరంగ సభను నిర్వహించిన మోదీ, కాంగ్రెస్ పార్టీపై మరోసారి విమర్శలు సంధించారు.ఎన్నికల్లో ప్రచార పర్వం ముగియడంతో.. ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టారు మోదీ. కన్యాకుమారిలో సుమారు 45 గంటలపాటు గడిపేలా కార్యక్రమాలను ప్లాన్ చేశారు. కన్యాకుమారిలోని ధ్యాన మండపంలో ప్రధాని మోదీ దాదాపు 45 గంటల పాటు మెడిటేషన్ సంకల్పించారు. ప్రధాని బస చేయనున్న స్వామి వివేకానందా స్మారకం.. కన్యాకుమారి నుంచి 500 మీటర్ల దూరంలో సముద్రం మధ్యలో ఉంటుంది. ఇక్కడ బంగాళాఖాతం, అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం కలుస్తాయి. 1892లో స్వామి వివేకానందా ఇక్కడే మూడు పగళ్లు, మూడు రాత్రులు ధ్యానం చేసి జ్ఞానాన్ని సంపాదించారని భక్తులు విశ్వసిస్తారు. 2019లో ఎన్నికలు ముగిసిన తర్వాత కేధార్‌నాథ్ గుహల్లో యోగా చేసిన మోదీ..ఈ సారి అందుకు భిన్నంగా దక్షిణాదిని ఎంపిక చేసుకున్నారు.024 ఎన్నికల ప్రచారం మోదీ తరహాలోనే సాగిందంటే అతిశయోక్తి కాదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ 145 ర్యాలీలు నిర్వహించగా, ఈ ఏడాది ఏకంగా 172 ర్యాలీలు జరిగాయి. వీటికి రోడ్ షోలు, ఇతర ప్రచార కార్యక్రమాలు జోడిస్తే ఈ సంఖ్య 206కి చేరింది. అదే సమయంలో, ప్రధాని మోదీ ఈ సంవత్సరం మీడియా ఇంటర్వ్యూలలో కూడా రికార్డు సృష్టించారు. దేశంలోని 80 మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తూ తన అభిప్రాయాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రయత్నించారు. అయితే మోదీ ఔట్ రీచ్ వ్యూహం కేవలం ర్యాలీలు లేదా ఇంటర్వ్యూలకే పరిమితం కాలేదు. ఈసారి తన ప్రసంగంలో కొత్త నైపుణ్యాన్ని పెంచుకున్నారు. మోదీ సందేశం మోదీ చేరుకోలేని చోటికి చేరింది. ఇందుకోసం ప్రధాని మోదీ ప్రత్యేక శైలిని అనుసరించారు.ప్రధాని మోదీ చేసిన ప్రసంగాలన్నింటిలోనూ కొన్ని విషయాలు మామూలే. మంగళసూత్రం అనే పదం ద్వారా దిగువ మధ్యతరగతి మహిళల గుండెల్లోకి ఎక్కుతూ, ఆవు-గేదెలు, పొలం దొడ్డి గురించి చెబుతూ ప్రతి గ్రామంలోని రైతులకు, కూలీలకు శ్రేయోభిలాషిగా ఉండేందుకు ప్రయత్నించారు. ముస్లింలు అనే పదాన్ని చెప్పి మెజారిటీ హిందువులలో సానుభూతితో కాంగ్రెస్ తోపాటు ఇతర ప్రతిపక్షాలను హిందూ వ్యతిరేకులుగా చేయడానికి ప్రయత్నించారు. చివరికి, ప్రతి బహిరంగసభలో, ప్రతి ర్యాలీలలో మాట్లాడిన తర్వాత, ప్రజలను ఉద్దేశించి %-% సరే, మీరు నా కోసం ఒక పని చేస్తారా? అంటూ జనం హృదయాలను దోచుకున్నారు. ప్రజలు చేతులు పైకెత్తి అభిమానులలా ఆయనకు మద్దతు పలికారు. మీరంతా ఇక్కడి నుంచి మీ ఇళ్లకు వెళ్లినప్పుడు మీ ఊరి పెద్దలకు నా శుభాకాంక్షలు చెప్పండి. మీ అబ్బాయి మోదీ మీకు శుభాకాంక్షలు పంపాడని చెప్పండి, నా తరపున అతనికి రామ్ రామ్ అని చెప్పండి. నా ఆశీర్వాదం కోసం అతనిని అడగండి అంటూ తన సభలకు రానివారికి సైతం దగ్గర కావాలని ప్రయత్నించారు.

విశేషమేమిటంటే, ప్రధాని ప్రతిసారీ భిన్నమైన స్వరాన్ని వినిపించారు. ఒక్కోసారి వృద్ధ తల్లికి నమస్కారాలు చెప్పాలని, మరి కొన్ని సార్లు మోదీ గ్యారెంటీ ఎవరికి అందలేదని, మూడోసారి ప్రతి ఇంటికి మోదీ గ్యారెంటీ అని చెప్పాలని అన్నారు. శాశ్వత ఇళ్లు నిర్మించుకోని చోట శాశ్వత ఇల్లు, తాగునీరు రాని చోట కుళాయి నీటి హామీ. అదేవిధంగా, విద్యుత్, రోడ్ల నుండి ఉజ్వల కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ వరకు వాగ్దానాలు చేస్తారు నరేంద్ర మోదీ.

మోదీ గతంలో నిర్వహించిన ర్యాలీలలో, వివిధ ప్రదేశాలలో, పిల్లలు, మహిళలు, విద్యార్థులు, పెద్దలు లేదా ఏదైనా సంస్థకు చెందిన కార్మికులు.. తాము తీసిన ఫోటోలు ప్రదర్శించినప్పుడు, వేదికపై నుండి చూసినప్పుడు, మోదీ ప్రసంగాన్ని ఆపివేసి, వాటిని వెంటనే సేకరించాలని %భ్రా+% జవాన్లను కోరారు. వెనుక పేరు, చిరునామా రాసి ఉన్న వారందరికీ తప్పకుండా సమాధానం ఇస్తానని మెసేజ్ కూడా ఇచ్చారు. ఈ ఎన్నికల కార్యకలాపాలను, ప్రజా సంబంధాలను ప్రచార వ్యూహాల నుండి వేరుగా చూడలేము..

**బిజీ షెడ్యూల్ మధ్యలో ప్రశాంతత.. 45 గంటల పాటు ధ్యానముద్రలోకి ప్రధాని మోదీ..**

భారత ప్రధాన మంత్రి మోదీ రూటే సెపరేట్. లోక్‌సభ ఎన్నకల ప్రచారం ముగియడంతో ఆయన ధ్యాన ముద్రలోకి వెళ్లారు. 2019 ఎన్నికలు ముగిశాక కేదార్‌నాథ్ గుహల్లో ధ్యానం చేసిన మోదీ.. ఈసారి తమిళనాడు కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌ను ఎంచుకున్నారు. మే 30వ తేదీ సాయంత్రం మొదలైన ధ్యానం మే31 శుక్రవారం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. భారత ప్రధాన మంత్రి మోదీ రూటే సెపరేట్. లోక్‌సభ ఎన్నకల ప్రచారం ముగియడంతో ఆయన ధ్యాన ముద్రలోకి వెళ్లారు. 2019 ఎన్నికలు ముగిశాక కేదార్‌నాథ్ గుహల్లో ధ్యానం చేసిన మోదీ.. ఈసారి తమిళనాడు కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌ను ఎంచుకున్నారు. మే 30వ తేదీ సాయంత్రం మొదలైన ధ్యానం మే31 శుక్రవారం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. వివేకానంద రాక్‌లో ఉన్న ధ్యాన మండపంలో ప్రధాని మోదీ ధ్యాన ముద్రలోకి వెళ్ళారు.

గురువారం ఢిల్లీ నుంచి కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోదీ ముందుగా భగవతీ అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భగవతి అమ్మన్ ఆలయం లోకి సాంప్రదాయ దుస్తుల్లో వచ్చారు మోదీ. అమ్మవారికి ప్రదక్షిణ చేసి కొబ్బరికాయ, అరటిపండ్లు సమర్పించారు. ఆలయ పూజారులు ప్రధానికి అమ్మవారి చిత్రపటం అందజేశారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కన్యాకుమారిలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు ఆ ప్రాంతాన్ని సీజ్ చేశాయి. మోదీ ధ్యానం సమయంలో స్మారక చిహ్నంలోకి పర్యాటకులను అనుమతించరు. 2019 ఎన్నికల ప్రచారం తర్వాత ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లోని రుద్రగుహాలో మోదీ 17 గంటలపాటు ధ్యానం చేశారు.

జూన్ 1న ఆయన బయలుదేరే ముందు, ప్రధాని మోదీ స్మారక చిహ్నం పక్కన ఉన్న తిరువల్లువర్ విగ్రహాన్ని కూడా సందర్శించనున్నారు. స్మారక చిహ్నం 133 అడుగుల ఎత్తైన విగ్రహం రెండూ చిన్న ద్వీపాలలో నిర్మించారు. ఇవి సముద్రంలో ఒంటరిగా, మట్టిదిబ్బల వంటి రాతి నిర్మాణాలు కనిపిస్తాయి. స్వామి వివేకానంద పేరిట ఉన్న స్మారకం వద్ద మోదీ 45 గంటలపాటు బస చేసేందుకు భారీ భద్రతతో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రధాని మోదీ తొలిసారిగా వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద బస చేయనున్నారు. స్వామి వివేకానంద 1892 చివరిలో ఇక్కడ ధ్యానం చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత, ప్రశాంత వాతావరణంలో ప్రధాని మోదీ ధ్యానం చేస్తున్నారు.

ప్రధాని మోదీ కన్యాకుమారికి చేరుకున్న నేపథ్యంలో.. 32 ఏళ్ల నాటి ఆయన ఫోటో ఒకటి నెట్టింగ చక్కర్లు కొడుతోంది. ఈ ప్రఖ్యాతస్థలం వద్ద ఆయన పర్యటించిన 32 ఏళ్ళ క్రితం ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కన్యాకుమారిలోని వివేకానంద శిలాస్మారకం నుంచే 1991 డిసెంబరు 11న బీజేపీ ఏక్తాయాత్రను ప్రారంభించింది. అప్పటి బీజేపీ నేతలు స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద నివాళు లు అర్పించారు. ఈ యాత్రకు నాయకత్వం వహించిన మురళీమనోహర్ జోషితోపాటు నరేంద్ర మోదీ కూడా ఆ చిత్రంలో కనిపించారు.

## తెలంగాణ విద్యార్థులకు అలర్ట్.. నేటితో ముగిసిన వేసవి సెలవులు! రేపట్నుంచి తరగతులు ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేటితో (మే 31)తో సెలవులు ముగియనున్నాయి..

హైదరాబాద్, మే 31: తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేటితో (మే 31)తో సెలవులు ముగియనున్నాయి. దీంతో శనివారం (జూన్ 1) నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు పునఃప్రారంభం కానున్నాయి.

తెలంగాణ ఇంటర్ 2024-25 వార్షిక క్యాలెండర్ ముఖ్యమైన తేదీలు ఇవే..
జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 1, 2024.
దసరా సెలవులు: అక్టోబర్ 10 నుంచి 13 వరకు
దసరా అనంతరం అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి
హాఫ్ ఇయర్ పరీక్షలు: నవంబర్ 18 నుంచి 23 వరకు
సంక్రాంతి సెలవులు: జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు
సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 17 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి
ప్రీ ఫైనల్ పరీక్షలు: జనవరి 20 నుంచి 25 వరకు, 2025.
ప్రాక్టికల్ పరీక్షలు: ఫిబ్రవరి మొదటి వారం, 2025.
థియరీ పరీక్షలు: మార్చి మొదటి వారం 2025 నుంచి ప్రారంభం
2024-25 విద్యా సంవత్సరానికి చివరి పని దినం: మార్చి 29, 2025.
వేసవి సెలవులు: మార్చి 30 నుంచి జూన్ 1, 2025 వరకు
ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు: మే చివరి వారం 2025
2025-26 విద్యా సంవత్సరానికి జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 2, 2025.

టీఎస్పీయస్సీ ఏఎంవీఐ ధ్రువీకరణ పత్రాల పరిశీలన తేదీలు వెల్లడి

తెలంగాణ రవాణాశాఖలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) పోస్టుల భర్తీకి జూన్ 12, 13 తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేయనున్నట్లు టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి టీజీపీఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. ఇందులో ఎంపికైన వారు జూన్ 10 నుంచి 13 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు.

## సిమ్లా అడవులలో భారీ అగ్నిప్రమాదం.. సిమ్లా-కల్కా రైల్వే ట్రాక్‌కి చేరుకున్న మంటలు.. పలు రైళ్లు రద్దు..

సిమ్లా-కల్కా రైల్వే ట్రాక్ కూడా ఈ అగ్నిప్రమాదంలో చిక్కుకుంది. ఈ భారీ అగ్నిప్రమాదం దృష్ట్యా ట్రాక్‌పై నడుస్తున్న అన్ని రైళ్ల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కొన్ని రైళ్లు తారాదేవి స్టేషన్‌లో నిలబడి ఉండగా కొన్ని రైళ్లు కింద నిలిపివేశారు. రైళ్లు కూడా వెళ్లలేని విధంగా మంటలు ఎగిసిపడుతున్నాయి. కల్కా నుంచి బయలుదేరే రైళ్లను తారా దేవి స్టేషన్‌లో నిలిపివేశారు.

## ఎడిటోరియల్

### అబద్ధాల పరంపర

అధికారమే పరమావధిగా ప్రధాని నరేంద్ర మోడీ సాగిస్తున్న అబద్ధాల ప్రచారం మేరలు మీరుతోంది. పోలింగు దశ ఒక్కొక్కటి దాటుతున్నకొద్దీ 'సంఘ్' స్వాభావిక విద్వేషతత్వం, వికృత కోణం ఒక్కొక్కటిగా బట్టబయలు కావడం మొదలైంది! ఒక నిర్దిష్టత, నియతి, నిజాయతీతో సంబంధం లేని విధంగా ఉద్వేగాలను రెచ్చగొట్టే ప్రచార పర్వానికి మోడీ తెరలేపారు. తాజాగా ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యం మీదనే ఆజ్యం రంగరించి, అందులోంచి లబ్ధి పొందాలని చూడడం ప్రధాని పదవికే తలవొంపు. నిన్నమొన్నటిదాకా పార్లమెంటులో మద్దతు పొందిన బిజెడి మీదా, ఆ పార్టీ అధినేత నవీన్ పట్నాయక్ మీదా మోడీ వరుసగా చేస్తున్న అసత్య ప్రచారం చౌకబారుగా ఉంది. ఒడిశాలో ఒక తమిళ అధికారి పెత్తనమే కొనసాగుతుందని, నవీన్‌పై కుట్ర జరుగుతుందని, తాము అధికారంలోకొచ్చాక దానిపై కమిటీ వేసి విచారిస్తామని ప్రధాని వ్యాఖ్యానించటం అత్యంత దిగజారుడుతనం. మోడీ తన ఆరోగ్యం గురించి అంత ఆందోళన చెందుతుంటే– తనను పరామర్శించాల్సింది పోయి, ఊరంతా చాటటం దేనికని నవీన్ పట్నాయక్ గట్టిగానే తిప్పికొట్టారు. తన ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. మోడీ సాగిస్తున్న ఈ విష ప్రచారపు విన్యాసం ఇంతకు ముందెన్నడూ ఏ భారత ప్రధానీ చేయనిది. ఈ ధోరణి ప్రపంచ దేశాల ముందు మన దేశం పరువును గంగలో కలుపుతోంది.

ఈ విడత సార్వత్రిక ఎన్నికల్లో రామమందిరం, పౌరసత్వ సవరణ చట్టం, ఏకీకృత పౌరస్మృతి వంటి అంశాలను ప్రసంగాల్లో పురెక్కించి, ఓట్ల లబ్ధి పొందాలని కాషాయ పరివారం గట్టిగా భావించింది. కానీ, దేశ ప్రజల ఆశలూ, ఆకాంక్షలూ, ప్రాధాన్యాంశాలూ వేరుగా ఉన్నాయి. పెరిగిన నిరుద్యోగం, ఉపాధి లేమి, హెచ్చిన నిత్యావసర వస్తువుల ధరలూ ప్రజల దైనందిన జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఉద్యోగాల్లో ఊగిపోవటం కన్నా కళ్ల ముందున్న బతుకు వెతలు తీరటమే ముఖ్యమన్న మెలకువ ప్రాధాన్యాన్ని సంతరించుకొంది. తొలి, మలి విడతల పోలింగ్‌లో ఓటర్ల మనోగతం వ్యక్తమైన తీరు మోడీ బృందానికి కలవరం కలిగించింది. సొంతంగా 370 స్థానాలు సాధిస్తామంటూ బీరాలు పలికిన బిజెపి శిబిరానికి– అడుగు జారిపోతున్న వాస్తవ దృశ్యం అర్థమైంది. దీంతో, మోడీ షా ద్వయం అబద్ధాలు చెప్పయినా ఓట్లు రాల్చుకోవాలని బరితెగించింది. విపక్షాలు అధికారంలోకొస్తే అయోధ్య మందిరానికి తాళాలు వేస్తారని, కూల్చివేస్తారని అడ్డూఅదుపూ లేకుండా స్వయంగా మోడీనే విష ప్రచారానికి ఒడిగట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లిములకు దోచి పెడుతుందని విద్వేషం కక్కారు. ఒకపక్క గాలి జనార్ధన రెడ్డి లాంటి అవినీతిపరులను పార్టీలోకి చేర్చుకొని, మరోపక్క విపక్ష నాయకులు అవినీతికి పాల్పడి జైల్లో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాల మీదికి ఇడి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొలిపి, కేసులు బనాయించి, ఆ కేసుల ఆధారంగానే ఇప్పుడు నిందాప్రచారం లంఘించారు. పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలేంటో చెప్పటం మానేసి, గత ఎన్నికల మాదిరిగానే ఉద్వేగాలతో దేశాన్ని ఊపేయాలని దిగజారుడు వ్యూహాన్ని రక్తి కట్టించటానికి మోడీ తెగ తాపత్రయపడుతున్నారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రని, స్ఫూర్తిని చరిత్ర పుటల్లోంచి చించేసి, కాషాయ కహానీలకు పట్టం కట్టాలని సంఘ్ పరివారం మొదటినుంచీ ప్రయత్నం చేస్తూనే ఉంది. సందర్భం వచ్చిన ప్రతిసారీ గాంధీ, నెహ్రూ తదితరుల పాత్రను తగ్గించే పారాయణాన్ని వల్లిస్తూనే ఉంటుంది. గాంధీని తక్కువ చేయటానికి ఈసారి మోడీ చేసిన విఫల విన్యాసం మరీ హాస్యాస్పదం! గాంధీపై సినిమా వచ్చాకే ఆయన ప్రసిద్ధి పొందాడట! మోడీ ఇలా వ్యాఖ్యానించటం చరిత్రపై మరక పూయడమే! తాను గద్దె నెక్కటానికి కాషాయ పరివారం ఎంతటి నీచానికైనా ఒడిగడుతుందని చెప్పటానికి ఈ ఎన్నికల కాలంలో మోడీ వల్లిస్తున్న అబద్ధాల పరంపరే పెద్ద ఉదాహరణ.

# నగరాలా! అగ్నిగుండాలా!!



వచ్చే ఐదేళ్లలో భూగోళం అగ్నిగుండంలా వేడిసెగలు కక్కుతుందని ఐక్యరాజ్యసమితి గత ఏడాది హెచ్చరించడం చూస్తే అదంతా వాస్తవమే అన్న ఆందోళన ఇప్పుడు కలుగుతోంది. ఢిల్లీలో బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయానికి 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఢిల్లీయే కాదు దేశంలోని దాదాపు అన్ని నగరాల పరిస్థితి ఇదే విధంగా ఉంటోంది. రాజస్థాన్‌లోని ఫలోడీలో 2016 మే 15న 51 డిగ్రీల ఉష్ణోగ్రత అప్పటికి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించగా, ఇప్పుడు ఆ రికార్డును ఢిల్లీలోని ముంగేష్‌పూర్ మే 29న అధిగమించడం విశేషం. 2019 జూన్ 1న రాజస్థాన్ చురులో 50.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఉత్తరాదిలోని అనేక ప్రాంతాలు నిప్పుల కుంపటిలా వేడిగాలులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. గత కొన్ని రోజులుగా దేశం లోని వాయువ్య ప్రాంతాల్లోని వాతావరణ కేంద్రాల్లో 50 డిగ్రీల ఉష్ణోగ్రతను నమోదు చేస్తున్నాయి. బీహార్‌లో బుధవారం నాడు అత్యంత వేడికి 50 మంది విద్యార్థులు సొమ్మసిల్లి పోయారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తున్నది. వడగాడ్పుల కారణం గానే రాజస్థాన్‌లో గత వారం రోజుల్లో 33 మంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో బుధవారం 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చెన్నై నగరంలో కూడా మంగళ, బుధవారాల్లో 42 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ నేపథ్యంలో భూతాపం రానురాను పెరుగుతుండడమే ఈ పరిస్థితికి కారణమన్న చర్చ తెరపైకి వస్తోంది.వచ్చే ఐదేళ్లలో 2028 నాటికి ఏదో ఒక సంవత్సరం అత్యంత అసాధారణ వేడి సంవత్సరంగా రికార్డు కెక్కుతుందని, మిగతా మూడు సంవత్సరాల్లోని రెండు సంవత్సరాల్లో ఒక సంవత్సరం కీలకమైన భూతాప పరిధి 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ స్థాయి దాటే ప్రమాదం కనిపిస్తోందని ప్రపంచ వాతావరణ సంస్థ తాజాగా అంచనా వేసింది. 2030 లోపుగానే 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ పరిధి దాటిపోవచ్చునేమో అన్న భయం శాస్త్రవేత్తల్లో కలుగుతోంది. గత ఏడాది మే నెలలో కూడా తెలుగు రాష్ట్రాల్లో 45.2 నుంచి 46.4 డిగ్రీల వరకు అత్యంత గరిష్ఠంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేడిమికి భూతాపం, ఎల్‌నినో (వర్షాభావ పరిస్థితి)ప్రధాన కారణాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అసాధారణ ఉష్ణోగ్రతల కారణంగా దేశంలో ఏటా 84 వేల మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారు.వడగాడ్పుల తీవ్రతకు 2030 నాటికి దేశంలో 5.8 శాతం వరకు పని గంటలు తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. రెండేళ్ల క్రితం 2022 ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదై ఎన్నో అనర్థాలు దాపురించాయి. దాదాపు 90 శాతం మంది తమ మనుగడ సరిగ్గా సాగక ఆదాయం కోల్పోయి దారిద్ర్యాన్ని అనుభవించారని నివేదికల ద్వారా వెల్లడైంది. గర్భస్థ శిశువులపై కూడా వడగాడ్పులు విపరీత ప్రభావం చూపించాయి. పుట్టకుండానే తల్లి కడుపున కన్నుమూసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. 2015లో వడగాడ్పులకు 2330 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం నగరాలకు ఏటా వలస వచ్చే కొన్ని లక్షల మంది నగరాల్లోని అసాధారణ వేడి వాతావరణానికి తట్టుకోలేకపోతున్నారు. ఉదాహరణకు 2022లో ఢిల్లీలోని 32 మిలియన్ మంది వడగాడ్పులకు నరకయాతన అనుభవించారు. ఆరుబయలు ప్రాంతాల్లోని నిర్మాణాల్లో పని చేసే కార్మికులు వడగాడ్పులు భరించలేక ఏడాదికి 162 పని గంటలు కోల్పోతున్నారని ఓ అధ్యయనంలో వెల్లడైంది.విపరీతమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు వల్ల వ్యవసాయ ఉత్పత్తులు కూడా తగ్గిపోతున్నాయి. పంజాబ్, హర్యానాల్లో గోధుమ దిగుబడి గత ఏడాది తగ్గింది. ఈ తగ్గుదల 8 శాతం వరకు ఉందని రైతులు చెప్పారు. గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉత్పత్తి అయ్యే జీలకర్ర సాగులో 90 శాతంపై ఈ వేడి ప్రభావం పడుతోంది.

అత్యధిక ఉష్ణోగ్రతలు ఇదే విధంగా కొనసాగుతుంటే రానున్న ఏడేళ్లలో జిడిపిలో 2.5 శాతం నుంచి 4.5 శాతం వరకు దేశం నష్టపోవలసి వస్తుందని మెకెన్సీ గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ హెచ్చరించింది. వ్యవసాయం అనేది ఇతర రంగాల కన్నా వాతావరణ మార్పులకు ఎక్కువగా ప్రభావితం అవుతుంటుంది. పర్యావరణం మార్పుతో తెగుళ్లు పుట్టుకొచ్చి పంటల దిగుబడి తగ్గిపోతుంది.కీటకాల ద్వారా శ్వాసకోశ, హృదయ కోశ వ్యాధులతో పాటు మధుమేహం, మూత్రపిండాల వ్యాధులు దాపురిస్తుంటాయి. పని చేసే సామర్థ్యం కోల్పోయి, కార్మికశక్తి క్షీణిస్తుంది. విద్యుత్ కొరతతో సకాలంలో వైద్య చికిత్సలు అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉష్ణ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ప్రణాళిక సరిగ్గా అమలు కాకుంటే అత్యధిక వేడి వల్ల దేశంలో 2050 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక ప్రగతిని సాధించాలన్న లక్ష్యం దెబ్బతింటుంది.

# ఎన్నికల తర్వాత భవిష్యత్తేమిటి?



లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజు సమీపిస్తున్న వేళ, దేశ భవిష్యత్తు ఆ తర్వాత ఏ విధంగా ఉండవచ్చుననే ప్రశ్నపై స్పష్టత కనిపించడం లేదు. ఎవరు గెలిచి అధికారానికి రాగలరనే అంచనాలు సరేసరి. బిజెపికి లేదా ఎన్‌డిఎకి గతంలోవలె భారీ మెజారిటీ రాగలదా? లేక సీట్లు తగ్గి అయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునా? లేక అనూహ్యమైన రీతిలో 'ఇండియా' కూటమికి ఆధిక్యత లభించగలదా? అనే ప్రశ్నలపై ఎడతెగని ఊహాగానాలు సాగుతున్నాయి. ఇందుకు సమాధానం జూన్ 4న ఏ విధంగా తేలినప్పటికీ, పైన అనుకున్నట్లు ఆ తర్వాత దేశ భవిష్యత్తు ఏ విధంగా ఉండవచ్చుననే విషయమై ఆలోచించవలసిన సమయం కూడా ఆసన్నమైంది. ఎందుకంటే, ఎవరు అధికారానికి వచ్చినా ప్రజల పరిస్థితి ఎంత మెరుగుపడవచ్చుననే ప్రశ్నకు సమాధానం రావడం లేదు.ముందుగా జయాపజయాల పరిస్థితి చూసి, భవిష్యత్తు గురించిన చర్చలోకి తర్వాత వెళదాము. ఇంతకూ ఎవరు గెలవచ్చుననే ఊహాగానాలు ఇక్కడేమీ చేయడం లేదు. రెండు వైపులా గల వాదనలు ఏమిటో తెలిసిందే. కాకపోతే, అనుకూలతలు 'ఇండియా' కూటమి కన్నా ఎన్‌డిఎకు కొంత ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే సమయంలో, ఎన్నికలకు ముందు అట్లా కనిపించి కూడా ఫలితాలు మరొక విధంగా వెలువడిన సందర్భాలు గతంలో ఉన్నాయి. అందుకు మూడు కారణాలను చెప్పవచ్చు.ఒకటి, ఇంత సువిశాలమైన, వైవిధ్యమైన దేశంలో అంచనాలు తేలిక కాదు. రెండు, ప్రజలు ఒకప్పటివలే తమ అభిప్రాయాలను సర్వేయర్లకు మనసువిప్పి చెప్పకపోగా, సర్వే సంస్థలు కూడా తమ పని శాస్త్రీయంగా నిర్వహించడం లేదు. మూడు, ఆయా పార్టీలు లేదా వారి అనుకూలురు డబ్బిచ్చి చేయించే సర్వేలు కుప్పతెప్పలుగా విడుదలవుతూ ప్రజలను ప్రభావితం చేయజూడటం. ఇది చాలదన్నట్లు మేధావులు, అనబడే వారు సైతం తమ అభిమాన పార్టీల మధ్య చీలిపోయి, శాస్త్రబద్ధత ఏమీ లేకుండా, వాటికి అనుకూలం కాగల లెక్కలు ప్రచారంలోకి తెస్తున్నారు. ఈ స్థితిలో, ఎవరికెన్ని సీట్లు, ఎవరిది ప్రభుత్వమనే అంచనాలలోకి వెళ్లకపోవటమే మంచిది.ఎన్‌డిఎ, 'ఇండియా'లలో ఎవరు అధికారానికి వచ్చినట్లయితే పరిస్థితి ఏ విధంగా ఉండవచ్చునన్నది తర్వాతి విషయం. ఇక్కడ గమనించవలసిన అంశాలు రెండున్నాయి. బిజెపి అజెండాలో, ప్రచారంలో మతం, జాతీయత అన్నవి బాగా చోటు చేసుకున్నాయి. ఇది వారు తిరిగి పెద్ద మెజారిటీతో గెలిస్తే ఏ విధంగా ఉంటుంది? మెజారిటీ బాగా తగ్గితే ఎట్లా ఉండవచ్చును? ఒకవేళ 'ఇండియా' కూటమి అధికారానికి వస్తే పరిస్థితి ఏమిటి? అన్నవి ఒక విధమైన ప్రశ్నలు. సాధారణ పరిపాలనకు సంబంధించి ఆర్థిక విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం, విదేశాంగ విధానం, రక్షణ విధానం, ఆంతరంగిక విధానాలు ఎవరు గెలిస్తే ఏ విధంగా ఉండవచ్చుననేది రెండవ రకం ప్రశ్నలు. ఈ రెండింటిని కూడా అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తే తప్ప, ఎన్నికల అనంతరం దేశ భవిష్యత్తు గురించి మన కేమీ తెలియదు. గెలిచేది ఎవరనే ప్రశ్న కన్న పరిపాలన గురించిన ఈ ప్రశ్నలు ఎక్కువ ముఖ్యమని వేరే చెప్పనక్కర లేదు.ఇప్పుడు మొదటి ప్రశ్నను చూద్దాము. హిందూత్వ స్థాపన తమ లక్ష్మనటంలో బిజెపికి ఇక దాపరికమేమీ లేకుండాపోయింది. వాజ్‌పేయీ 19962004 మధ్య పాలించినపుడు ఇటువంటి అజెండాను ముందుకు తేలేదు. మోడీ కూడా 201419 మధ్య దీనిని చాలా వరకు మంద్ర స్థాయిలోనే ఉంచి, 2019లో రెండవ సారి అధికారానికి వచ్చినప్పటి నుంచి తీవ్రతను పెంచారు. అభివృద్ధిలో గుజరాత్ నమూనా మాటేమో గాని, సమాజాన్ని కాషాయీకరించడంలో మాత్రం గుజరాత్ నమూనాను అమలు పరచడం మొదలుపెట్టారు. అక్కడ ఆయన అధికారంలో ఉండిన 200114 మధ్య కాషాయీకరణ జరిగిన తీరుపై తగినన్ని అధ్యయనాలున్నాయి. అదే నమూనాను ఆయన 2019 నుంచి జాతీయ స్థాయిలోకి తీసుకు రావడం మొదలు పెట్టారు.ందుకు ఇక మీదట పగ్గాలు ఉండబోవని ప్రస్తుత ఎన్నికల ప్రచారపు తీరును బట్టి ఆయన దేశ ప్రజలకు తెలియజెప్పుతున్నారు. అయితే ఇందుకు షరతులున్నాయి. 2019లో కన్న బిజెపి (303), ఎన్‌డిఎ (352)ల బలం పెరగాలి లేదా కనీసం ఇంచుమించు ఆ స్థాయిలో ఉండాలి. తమ స్వంత బలం 370కి, ఎన్‌డిఎ స్థానాలు 400కు పైగా చేరగలవని మోడీ ప్రచారం చేస్తున్నారు. అది నెరవేరకపోయినా, ఒకవేళ 2019 కన్న తగ్గినప్పటికీ స్వల్పంగానే అయిన పక్షంలో బిజెపి, సంఘ్ పరివార్‌ల కాషాయీకరణ ప్రణాళికకు తగిన ఊతం తప్పక లభిస్తుంది. అనగా 202429 మధ్య కాలం ఇందుకు సంబంధించి ఏ విధంగా సాగగలదీ ఎవరి ఊహాగానాలు వారు చేయవచ్చు. దాని ప్రభావాలు సమాజంపై, మత సామరస్యత, శాంతి భద్రతలపై ఎట్లా ఉండేది కూడా అంచనాలకు రావచ్చు. ఒకవేళ బిజెపి సీట్లు 2019 కన్న గణనీయంగా తగ్గినా, లేక వారసలు అధికారానికి రాకపోయినా కాషాయీకరణకు సంబంధించి ఏమి జరగవచ్చునన్నది ఒక ముఖ్యమైన ప్రశ్న.ఇక్కడ జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన విషయం ఉన్నది. అదేమంటే, బిజెపి సీట్లు గణనీయంగా తగ్గినా లేక అసలు అధికారంలోకి రాకపోయినా కాషాయీకరణ ప్రయత్నాలు ఆగకపోవచ్చు. అధికారానికి రాకపోతే అందుకు కేంద్ర ప్రభుత్వపు తోడ్పాటు ఉండదు గాని, బిజెపి రాష్ట్రాల తోడ్పాటు ఉంటుంది. ఆ రాష్ట్రాల సంఖ్య తక్కువ కాదు. ఒకవేళ కేంద్రంలో తక్కువ సీట్లతో అధికారానికి వచ్చినా, అది కొంత వెనుకబాటు అయ్యే మాట నిజమే గాని, అంతమాత్రాన కాషాయీకరణ ప్రయత్నాలు నిలిచిపోగలవనే హామీ లేదు. ఎందుకంటే, సంఘ్ పరివార్‌కు, బిజెపికి అది అన్నింటికన్న, ప్రభుత్వాధికారం కన్నా కూడా ముఖ్యమైన సైద్ధాంతిక లక్ష్యం. వారు ఆ లక్ష్యం కోసం అధికారాన్ని వదులుకుంటారు గాని, అధికారం కోసం లక్ష్యాన్ని కాదు. అయితే, అధికారం కోసం లక్ష్యం విషయంలో కొంత రాజీ పడే పద్ధతి వాజ్‌పేయీ, అద్వానీల కాలం వరకు ఉండేది. ఆ తర్వాత కాదు. మునుముందు ఏమయేదీ చెప్పలేము. కాని ప్రస్తుతం ఆ విధంగా లేదు. అందువల్ల, మెజారిటీ తగ్గినప్పటికీ బ్రేకులు పడతాయని భావించలేము.ఇది ఒకటైతే, ఒకవేళ 'ఇండియా' కూటమి గెలిచినట్లయితే కాషాయీకరణను ఆపగలదా అన్నది ఒక కీలకమైన ప్రశ్న. దీనిపై సెక్యులరిస్టులు అనబడేవారు, ముస్లింలు చాలా ఆశలు పెట్టుకున్నారు. అపుడు కాషాయీకరణకు ప్రభుత్వం నుంచి దోహదం లభించదు. కాని గ్రహించవలసిందేమంటే, సామాజిక స్థాయిలో కాషాయీకరణ ఇప్పటికే చాలా జరిగింది. ఇంకా జరుగుతున్నది. కొంత బాహాటంగా, కొంత చాపకింద నీరువలే. బిజెపి తిరిగి అధికారానికి రాకున్నా ఈ ప్రయత్నాలను సంఘ్ పరివార్ ఉధృతంగా సాగిస్తూనే ఉంటుంది. అపుడు మరింత పట్టుదలతో చేయవచ్చు కూడా. ఇందులో సమస్య ఏమంటే, స్వయంగా కాంగ్రెస్ పైకి ఏమి మాట్లాడినా, వారికి ప్రణాళికబద్ధమైన, అంకిత భావం గల సెక్యులర్ అజెండా నెహ్రూ తర్వాత ఎప్పుడూ లేదు. పైగా, హిందూత్వ వ్యాప్తికి భయపడి సాఫ్ట్ హిందూత్వ విధానాలను అనుసరిస్తూ వస్తున్నారు.అందుకు రాహుల్ గాంధీ మినహాయింపు కారు.